# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 21, నవంబర్ 2023 16 పేజీలు


## తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన నడుస్తుంది



2లో...

# ఓటు ప్రజల తలరాతను మారుస్తుంది

ఆటోలకు ఫిట్ నెస్ ఛార్జీలు రద్దు చేస్తాము

కాంగ్రెస్ పార్టీ భూమాత తెస్తుందా.. భూ మేత తెస్తుందా.?

రాష్ట్రానికి మెడికల్, నవోదయ విద్యాలయలు ప్రకటించని పార్టీ బీజేపీ

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్



2లో..

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** ఓటు మీ తలరాతను మారుస్తుంది, అందుకే ఆలోచించి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయండి అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. ఆలోచించకుండా అడ్డగోలుగా ఓటు వేస్తే తెలంగాణ ప్రజల బతుకులు ఆగం అవుతాయని స్పష్టం చేశారు. సోమవారం మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. వ్యవసాయం, వైద్యం వెంబడి పడి ఓ దారికి తెచ్చామని అన్నారు. వచ్చే దఫాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి ఉద్యోగావకాశాలు పెంచుతామని ప్రకటించారు.

## ప్రపంచమే అబ్బురపడేలా రాజన్న ఆలయాన్ని

# అభివృద్ధి చేస్తాం

- ప్రధానిని వేములవాడ తీసుకొచ్చి ప్రత్యేక నిధులు తీసుకొస్తా
- కేటీఆర్ నాస్తికుడు... మళ్లీ గెలిస్తే రాజన్న వద్ద దర్గా వెలిసినా ఆశ్చర్యం లేదు
- బిజెపి అభ్యర్థి వికాస్‌తో కలిసి వేలాది మందితో భారీ రోడ్ షో



2వపేజీలో...

**వేములవాడ, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వేములవాడ చేరుకున్న బండి సంజయ్‌కు ప్రజలు కనివిని ఎరగని రీతిలో ఘన స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్‌తో కలిసి సాయి రక్ష చౌరస్తా, జగిత్యాల బస్టాండ్, సుభాష్ నగర్ మీదుగా కొనసాగుతున్న వేలాది బైక్‌లతో రోడ్ షో నిర్వహించారు. దారి పొడవునా ప్రజలకు అబివాదం చేశారు. రాజన్న ఆలయం సమీపంలో ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. వేములవాడను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో డాక్టర్ చెన్నమనేని వికాస్ బిజెపి తరుపున పోటీ చేస్తున్నారే తప్ప కాంగ్రెస్, బిఆర్ఎస్ మాదిరిగా దోచుకోవాలనే ఆలోచన లేదని అన్నారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్‌ల

# మొదటి దశ పరిశీలన పూర్తి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాకు వచ్చిన 624 అదనపు బ్యాలెట్ యూనిట్‌ల మొదటి దశ పరిశీలన పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పెద్దపల్లి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈవిఎం గోదాంలో ఈవిఎం యంత్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ సోమవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్‌తో కలిసి పరిశీలించారు.

## ఎన్నికల లెక్కింపు కేంద్రాల్లో పనులను

# త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



2లో...

# ఓటు ప్రజల తలరాతను మారుస్తుంది



మొదటి పేజి తురువాయి..

ఇండ్లులేని వాళ్లకు ఈసారి యుద్ధ ప్రాతిపదికన కట్టి ఇస్తామన్నారు. తెలంగాణలో రైతుల వరి ధాన్యం పండించినట్లు, వచ్చే ఐదేళ్ల యుద్ధ ప్రాతిపదికన అర్హులైన లబ్ధిదారులందరికీ ఇండ్లు కట్టి ఇస్తామని తెలిపారు. ఒక్కటెనుక ఒకటి అన్ని పూర్తి చేస్తామన్నారు. ఏదైనా పట్టుబడితే నేను గట్టింగ ఎంబడి పడ్తామని అన్నారు. వ్యవసాయం, వైద్యం వెంబడి పడి ఓదారికి తెచ్చానని చెప్పారు. ప్రజాస్వామ్యం వచ్చి 75 ఏళ్ల సుదీర్ఘ కాలం గడిచినా రావాల్సినంత పరిణతి రాలేదన్నారు. ప్రజాస్వామ్య పరిణిత వచ్చిన దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. ఎన్నికలొస్తే మన దగ్గర పెద్ద హడావిడిలో పాటు అబద్ధ వాగ్దానాలు, హామీలు ఉంటాయన్నారు. అమెరికాలాంటి దేశాల్లో ఇలాంటి ఎన్నికల సభలు ఉండవని, కేవలం టీవీల్లో చూసి ఓట్లేస్తారన్నారు. అలాంటి రోజులు దేశంలో రావాలని ఆకాంక్షించారు. రాయేదో, రత్నమేదో మీరే తేల్చాలని ప్రజలను కోరారు. 30 ఓట్లు, 3న లెక్కింపుతో దుకాణం ఒడుస్తుందనుకోవద్దు, అసలు పని అప్పుడే ఉంటదన్నారు. మంచి ప్రభుత్వాన్ని ఎంచుకోకపోతే మన ఓటే మనల్ని కాటేస్తుందన్నారు. అభ్యర్థుల గుణగణాలతో పాటు, వారి వెనక ఉన్న పార్టీని కూడా చూడటం అంతకంటే ముఖ్యమని స్పష్టం చేశారు. నిరుపేదలు, రైతులు, రాష్ట్రం గురించి ఆయా పార్టీలు ఎలా ఆలోచిస్తున్నాయన్నిది ప్రజలు చూడాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ సాధించడం కోసం, ప్రజల హక్కులు కాపాడటం కోసం అని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం చేస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు, మరి ఆమె రాజ్యంలో అన్నమే లేకుండే అని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీఆర్ పార్టీ ఎందుకు పెట్టాడని, రూ.2 కిలో బియ్యం ఎందుకు తెచ్చిందనీ ప్రశ్నించారు. ఎన్టీఆర్ రూ.2 కిలో బియ్యం తెచ్చిన తర్వాతనే, ప్రజలు రెండు పూటలు తినగలిగారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు దుబాయి, బొంబాయికి ఎందుకు వలసపోయారని ప్రశ్నించారు. ఉన్నోనికి ఉండటం, లేనోనికి లేకపోవడమేనా ఇందిరమ్మ రాజ్యమని ఎద్దేవా చేశారు. ఉన్న తెలంగాణను ఊడగొడితే 58 ఏండ్లు కొట్లాడాల్సి వచ్చిందన్నారు. ఎంతోమంది సచ్చిపోవాల్సి వచ్చింది, దీనికంతటికీ కాంగ్రెస్ కారణం కాదా అని విమర్శించారు. 1969 తెలంగాణ ఉద్యమంలో 400 మందిని పిట్టల్లాగా కాల్చేసారనీ ఆరోపించారు. ఉద్యమించాకా తెలంగాణ ఇస్తామని నమ్మించి 2004లో బీఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకుని రాష్ట్రం ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. ఆనాడు 33 పార్టీల మద్దతు కూడగట్టి మొండిగా ఉండి కొట్లాడం కాబట్టే తెలంగాణ ఇచ్చేందుకు దిగొచ్చారనీ చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సమితిని చీల్చే కుట్ర చేసారనీ, 2009లో నేను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేస్తే, తెలంగాణ ఇస్తామని మరోసారి మాట వెనక్కి తీసుకుంటే అనేక మంది యువత చనిపోయారని తెలిపారు. 15 ఏళ్లు ఉద్యమంలో కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్ అని, ప్రజలు అధికారం ఇస్తే 10 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్నామని అన్నారు. హుజురాబాద్‌కు చెందిన జిఆర్‌రెడ్డి అనే ఆర్థిక వేత్తను పిలిపించి రాష్ట్రం కోసం ప్రణాళికలు సిద్ధం చేసి, మంచి స్కీంలు తెచ్చినమని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన రూ.200 పింఛన్లు ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి రూ.2000 ఫించన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. వెయ్యి నుంచి రెండువేలకు ఫించన్లు పెంచాం.. మళ్లీ గెలిస్తే దీన్ని 5వేలకు తీసుకుపోతామన్నారు. కంటి వెలుగు అనే స్కీం గురించి ఎవరన్నా ఆలోచించారా, 3 కోట్ల మంది కంటి పరీక్షలు చేయించి 80 లక్షల మందికి అద్దాలిచ్చామని తెలిపారు. గర్భిణీలు ప్రసూతికి పోతే అడ్డమైన ఆపరేషన్లు చేసేవారు కానీ ప్రభుత్వం అమ్మఒడి వాహనాల్లో సర్కారు ఆస్పత్రుల్లో ప్రసవం చేయించి కేసీఆర్ కిట్ ఇచ్చి ఇంటి దగ్గర దించుతున్నారని తెలిపారు. హోంగార్డులకు అత్యధిక వేతనం ఇచ్చే రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. రాష్ట్రంలో ఆటోరిక్షా నడుపుకునే వాళ్ళందరికీ ఓ శుభవార్త చెబుతున్నాని, ఫిట్ నెస్ ఫీజు మళ్ళీ గవర్నమెంట్ రాగానే రద్దు చేస్తామన్నారు. ఏడాదికోసారి ఆటో రిక్షాల ఫిట్ నెస్ కోసం 12 వందలు ఖర్చు చేస్తున్నారని వారి కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. నాకు కరీంనగర్‌కు ఏదో లింకుంది, ఇక్కడి పిల్లనే నేను పెళ్లి చేసుకున్ననని తెలిపారు. కరీంనగర్‌కు ఎప్పుడొచ్చినా ఇక్కడి నుండే స్కీం ప్రకటిస్తున్నా ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులకు ఫిట్ నెస్ ఫీఉ రద్దు చేసే స్కీంను ప్రకటిస్తున్నానని చెప్పారు. నీటి తీరువా ఇండియా అంతటా ఉంది కానీ రాష్ట్రంలో రద్దు చేస్తామన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంటు, రైతుబంధు ఇస్తున్నామని చెప్పారు. రైతు భీమా ఇచ్చి, కుటుంబానికి ఆసరా కల్పించామన్నారు. వెయ్యి రెండు వేల కోట్ల నష్టమొచ్చినా ధాన్యమంతా సర్కారు కొనేలా చూసమని చెప్పారు. ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాసులో కనిపిస్తున్నయంటే ఎట్లా సాధ్యమైందని ప్రశ్నించచారు. ప్రజలు కట్టే పన్నులను రైతుబంధు రూపంలో కేసీఆర్ వేస్ట్ చేస్తున్నడని కాంగ్రెస్ వాళ్లు చెబుతున్నారు. మానకొండూరు నియోజకవర్గ అభ్యర్థి రసమయి బలాకిషన్ లంటి వాళ్లంతా తెలంగాణ ధూం ధాం పెట్టి పక్షుల్లాగా రాష్ట్రమంతా తిరిగి ఉద్యమం చేసారన్నారు. మళ్ళీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రసమయి బాలకిషన్‌ను నియోజకవర్గ ప్రజలు గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. దళితజాతి తరతరాలుగా వివక్షకు గురైందనీ, 75 ఏళ్లలో ఈ జాతిని వివక్షకు గురిచేసారనీ తెలిపారు. అందుకే మేము దళితబంధు తెచ్చామని, ఈ పథకం ఇప్పుడు దళిత కుటుంబాల్లో కాంతులీనుతోందన్నారు. ఓట్లనగానే ఆగం కాకుండా స్థిరంగా కూర్చుని ఆలోచించి ఓట్లేయండన్నారు. బీజేపీ పార్టీ దాందో కథ. మోడీ 150 మెడికల్ కాలేజీలు పెడితే, వంద ఉత్తరాలు రాసినా రాష్ట్రానికి ఒక్కటి కూడా మెడికల్ ఇవ్వలేదన్నారు. జిల్లాకో నవోదయ కళాశాల పెట్టాలన్న కేంద్రం తెచ్చిన చట్టాన్ని ఉల్లంఘించి రాష్ట్రానికి ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వవని, నవోదయ కళాశాల ఇవ్వని బీజేపీకి ఒక్క ఓటు కూడా వేయద్దన్నారు. ఆ పార్టీకి ఓటేస్తే మోరీలో వేసినట్లే, మోరిలో వేసే బదులు రసమయికి వేయండన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల లెక్కింపు కేంద్రాల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** శాసన సభ ఎన్నికల లెక్కింపు కేంద్రాల్లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.సోమవారం రోజున నూకపల్లిలోని విఆర్‌కె కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంను ఎన్నికల పరిశీలకులు,అదనపు కలెక్టర్లు,రిటర్నింగ్ అధికారులతో కలిసి సందర్శించారు.స్ట్రాంగ్ రూమ్స్,లెక్కింపు గదులు,ఏజెంట్స్ రూట్,మీడియా పాయింట్,తదితర ఏర్పాట్లను పరిశీలకులతో కలసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్ రంజన్‌మీనా,హెచ్ బసవ రాజేంద్ర,వివేకానందసింగ్,ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవో/రిటర్నింగ్ అధికారులు,డిఎస్పీ,ఇతర శాఖల అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్‌ల మొదటి దశ పరిశీలన పూర్తి

మొదటి పేజి తురువాయి..

జిల్లాలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వినియోగించే బ్యాలెట్ యూనిట్‌లను కలెక్టర్ పరిశీలించి, అక్కడ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో 3 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 2 బ్యాలెట్ యూనిట్లను వినియోగించడం జరుగుతుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన అదనపు బ్యాలెట్ యూనిట్ వినియోగిస్తున్న నేపథ్యంలో జిల్లాకు 624 అదనపు బ్యాలెట్ యూనిట్‌లు వచ్చాయని అన్నారు. జిల్లాకు కేటాయించిన అదనపు బ్యాలెట్ యూనిట్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ పరిశీలన పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, తహశీల్దార్ రాజ్‌కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులున్నారు.

# ప్రపంచమే అబ్బురపడేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

మొదటి పేజి తురువాయి..

ఎంపీగా ఉంటూ ఈ నియోజక వర్గ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు తెచ్చానని తెలిపారు. ఈ నియోజక వర్గానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఎవరెక్కువ నిధులు ఖర్చు చేశారో చర్చకు సిద్ధమా అని ప్రశ్నిస్తూ కెసిఆర్ నా సవాల్ స్వీకరించాలని కోరుతున్నానని సవాల్ విసిరారు. నేను అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే కెసిఆర్ మాత్రం బాబ్రీ మసీదు కూల్చివేత గురించి మాట్లాడుతున్నారని, కెసిఆర్ నేను కరసేవలో పాల్గొన్న గర్వంగా చెబుతా... ఏం చేసుకుంటావో చేస్కో, కెసిఆర కొడుకు నాస్తికుడు... పొరపాటున మళ్లీ బిఆర్ఎస్ గెలిస్తే రాజన్న ఆలయం వద్ద దర్గాను నిర్మించినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని అన్నారు. హిందూ సమాజమంతా ఆలోచించాలని కోరారు. తెలంగాణలో బిజెపి గాలి వీస్తోందని, ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. పేపర్లు, టివిలు చూసి మోసపోవద్దని కోరుతున్నానని, గతంలో ఇట్లనే ప్రచారం చేస్తే, జిహెచ్‌ఎంసి, దుబ్బాక, హుజూరాబాద్ ఎన్నికల ఫలితాల్లో బిజెపి సత్తా చాటిందని, రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో వేములవాడను అభివృద్ధి చేస్తానని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు 12శాతం ఓట్ల కోసం ఎంఐఎం వద్ద మోకరిల్లుతున్నాయని, టోపిలు పెట్టుకొని మసీదుకు వచ్చి నమాజ్ పేరుతో ముస్లింలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. 12శాతం మైనారిటీ ఓట్ల కోసం 80శాతం హిందూ ఓట్లను కాంగ్రెస్, బిఆర్ఎస్ మోసం చేశాయని అన్నారు. హిందూ సమాజం ఆ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఒకటవ తేదీ నాడు జీతాలిచ్చే పరిస్థితి లేదని అన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎట్లా గట్టెక్కిస్తాయో చెప్పాలని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉన్నందున డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర ఆలయం కాశీ మాదిరిగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వికాస్ రావును గెలిపిస్తే వారణాసి మాదిరిగా వేములవాడను సమగ్రాభివృద్ధి చేసి ప్రపంచమే ఆశ్చర్యపోయేలా చేస్తామని అన్నారు. వేములవాడ దేవస్థాన అభివృద్ధికి 400 కోట్లు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేసిన చరిత్ర కెసిఆర్‌దని, ఆలయయ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను సాగనంపాలని కోరారు. వికాస్ రావును గెలిపించి డిసెంబర్ 3న స్వామివారి సన్నిధానం వద్ద సంబురాలు చేసుకునేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి వికాస్, ఆయన సతీమణి దీప, జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షుడు సంతోష్ బాబు, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్‌షాకు కోరుట్లలో ఘన స్వాగతం

మొదటి పేజి తురువాయి..

**- షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తాం.. బీడీ కార్మికులకు అండగా ఉంటాం**



**కోరుట్ల, ప్రభాతవార్త:** మెట్‌పల్లి పట్టణంలోని స్టేడియంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల నియోజకవర్గ స్థాయి సకల జనుల విజయ సంకల్ప సభ నిర్వహించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా కోరుట్లలో హెలిప్యాడ్ ద్వారా రాగా కోరుట్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్‌తో పాటూ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ సభలో హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ వేములవాడ పార్లమెంట్ పరిధిలో 3లక్షలకు పైగా బీడీ కార్మికులున్నారని, వారికి నాణ్యమైన వైద్య సేవలందించడానికి నిజామాబాద్‌లో 5వందల పడకల ఆస్పత్రి ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రాంతంలో మూతపడ్డ మూడు షుగర్ ఫ్యాక్టరీలను తెరుపిస్తామన్నారు. రైతులకు వరి మద్దతు ధర రూ. 3వేల వందకు పెంచుతామని, ఇథనాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీ అరవింద్ పసుపు బోర్డు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత వ్వంతో పోరాటం చేశారని, ఆయన పోరాట పటిమతోనే పసుపు బోర్డు ఏర్పాటు చేశామన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నామని, పీయం నరేంద్ర మోదీ నేతృత్వంలో మన భారతదేశం ప్రపంచ దేశాలకు ధీటుగా తయరైందన్నారు. తెలంగాణ రాష్ట్రలో అవినీతి అంతమై అభివృద్ధి చెందాలంటే తెలంగాణ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలనా న్నరు. బీజేపీ అధికారంలోకి రాగానే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం మెట్‌పల్లిలో సభ ముగించుకొని కోరుట్లలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకొని వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ మాడవేని నరేష్, శీలం జయలక్ష్మి, ఆలేఖ్యమురళి, పెండెం గణేష్, నాయకులు సుధవేని మహేష్, పోతుగంటి శ్రీనివాస్, ఆకుల రంజిత్, కలాల సాయిచంద్, రాజు, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన నడుస్తుంది

మొదటి పేజి తురువాయి..

**- బిజెపితో ప్రజా కుటుంబ పాలన ఆరంభమవుతుంది**

**- బిజెపి ప్రజా సంక్షేమ పార్టీ...బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ప్రజలను క్షోభ పెట్టే పార్టీలు**

**- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ పాలన మాత్రమే నడుస్తుందని ప్రజలు బిఆర్ఎస్ పాలనకు చరమ గీతం పాడే సమయం ఆసన్నమైందని బిజెపి ప్రభుత్వం మాత్రమే ప్రజా కుటుంబ పాలనను నడిపిస్తుందని త్వరలోనే కుటుంబ పాలన నుండి తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం విముక్తి కలిగించి ప్రజా కుటుంబ పాలనను ఆరంభిస్తుందని కేం ద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో భారతీయ జనతా పార్టీ బహిరంగ సభ జరిగింది. ఇట్టి సభకు ముఖ్య అతిథిగా హాజరైన కేం ద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ అవినీతి పాలనపై కమిటి వేసి విచారించి జైలుకు పంపుతానాన్నరు. తండ్రి కొడుకులతో బిఆర్ఎస్ 2జి, ఓవైసిలతో కాంగ్రెస్ 3జి, కాంగ్రెస్ కుటుంబ పాలనతో 4జి పార్టీలుగా ఉన్నాయని విమర్శించారు. కుటుంబ పార్టీలను అంతమొందించడానికి ప్రతి ఒక్కరు బిజెపికు అండగా నిలబడాలని కోరారు. తెలంగాణాలో కారు స్టీరింగ్ కవిత, కెటిఆర్ చేతుల్లో లేదని ఎంఐఎం పార్టీ ఓవైసీ చేతుల్లో ఉందని తెలిపారు. సిఎం కెసిఆర్ ఓవైసికి భయపడి విమోచన దినోత్సవాన్ని జరపడం లేదని విమర్శించారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర దినోత్సవంగా జరుపుతామన్నారు. బిసిలను కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు మోసం చేశాయని బిజెపి మాత్రం బిసి ముఖ్యమంత్రి మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. పసుపు బోర్డు విషయంలో ఎంపి అర్వింద్ కేంద్రాన్ని ఒప్పించి సాధించడాని పసుపు ఆయుర్వేద గుణాలపై అధ్యయనం చేసేందుకు రూ.200కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డాక మూతపడిన చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిండచంతో పాటు గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఎన్నారై మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నిజామాబాద్‌లో బీడీ కార్మికుల కోసం 500 పడకలతో అతి పెద్ద ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం మేమే బిజెపి చిత్తశుద్ధితో ఉందని మాదిగలకు తగిన న్యాయం చేస్తామని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో బిజెపి బలపరిచిన అభ్యర్థి అర్వింద్ ధర్మపురిని గెలిపిస్తే పెద్ద స్థానంలో ఉంచుతామన్నారు. ప్రజలు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తే పార్టీ అయిన బిజెపి పార్టీ వైపే ఉన్నారాని తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్, జగిత్యాల అభ్యర్థి బోగ శ్రావణి, బిజెపి నాయకులు బొడ్ల రమేష్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, ఆకుల లింగారెడ్డి, సురభి నవీన్‌కుమార్, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్,డా.జెఎన్.సునీతా వెంకట్, వడ్డెపల్లి శ్రీనివాస్, గుంటుక సదాశివ్, బిజెవైఎం నాయకులు దొనికెల నవీన్, యాదగిరి బాబు, జిల్లా, మండల, పట్టణ, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు పెద్దపల్లిలో గెలుపు టీఆర్ఎస్‌దే

**పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గంలో ఎవరెన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా ప్రజలు అభివృద్ధికే పట్టం కడతారని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్,ఎలిగేడు,నారాయణపల్లె,నర్సా పూర్ గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ గతంలో గెలిచిన నాయకులు అభివృద్ధిని మరిచి తమ స్వప్రయోజనాల కోసం గెలిచిన పార్టీని మోసం చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులతో అంటకాగిన చరిత్ర ఉన్న నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి 9 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిని ప్రజలు ఆలోచించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ బీసీ బంధు దళిత బంధు లాంటి పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమ్మలు కావడం లేదన్నారు. అబద్దపు హామీలతో కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమ్మలు పరచ డంలో విఫలం అయింది అన్నారు. ఓట్ల కోసం కల్లబొల్లి మాటలు చెప్పి మోసం చేసే నాయకుల మాటలు నమ్మి ఆగం కావద్దన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి అనే పథకం ద్వారా అర్హులైన మహిళలకు 3000 అందిస్తామన్నారు. 400 కి గ్యాస్ సిలిండర్ రైతుబంధు 16 వేలకు పెంపు ఆరోగ్యశ్రీ పథకంలో 15 లక్షల వరకు ఉచిత వైద్యం పెన్షన్లు 5000 దివ్యాంగుల పెన్షన్లు 6000 కు పెంపు ఆసైన్డ్ భూములకు పట్టాలు అందిస్తామని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే పెద్దపల్లి నియోజకవర్గం పార్టీలు మారి ప్రజాప్రతినిధులను లెక్కకు తీసుకోవాల్సి న అవసరం లేదన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి,మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మీ దుర్గయ్య, సర్పంచులు మాడ కొండల్‌రెడ్డి,ఐలయ్యయాదవ్,గోపు విజేంద ర్‌రెడ్డి,దూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ కుక్కిరాల మహేశ్వరరావు,కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్,నాయకులు పెద్ది సమ్మయ్య,ఎన్ పోచాలు,బద్దం తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మణ్,తానుపర్తి సుధాకర్‌రావు, సంజీవరావు, ఆంజనేయరావు,ఆనందరావు,బాపయ్య,గోపాల్,బ ాసంపల్లి వినోద్,మహేందర్,బింగి రాజు, శ్రీనివాస్,సంపత్,తిరుపతి,రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ నర్సిని సుధాకం ారావు,శరత్‌రెడ్డి,కవ్వంపల్లి అనిల్,దూడమ్ వీరేశం లతో పాటు పెద్దఎత్తున మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

**-- ఇంటింటి ప్రచారంలో జడ్‌పిటిసి గంట**

ఓదెల, ప్రభాత వార్త:



ప్రజా సంక్షేమమే సిఎం కేసీఆర్ ధ్యేయమని జడ్‌పిటిసి గంట రాములు తెలిపారు. ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో సోమవారం జడ్‌పిటిసి గంట రాములు కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్ ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ.... పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, కారు గుర్తుకు ఓటు వేసి మూడవసారి వారిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల సరోజన ఐలయ్య యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు వేల్పుల చంద్రశేఖర్, యూత్ అధ్యక్షులు వేల్పుల అరుణ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ వేల్పుల స్వామి, నాయకులు పెండం శ్రీకాంత్, ఆది రామారావు, కందుల శ్రీనివాస్, వేల్పుల కుమార్, ఆది వెంకటయ్య, తాడవేణి శ్రీనివాస్, పుప్పాల వీరేశం, బండి ఓదెలు, కందుల రాజయ్య, పెండం కొమురయ్య, కందుల తిరుపతి, వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక యువకుడు ఆత్మహత్య

**- సూసైడ్ నోట్ రాసి ఉరి వేసుకున్న యువకుడు**

చందుర్తి, ప్రభాతవార్త.



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక, చేతిలో డబ్బులు లేకపోవడంలో చెల్లె పెళ్లి చేయలేకపోతున్నానని మనస్థాపానికి గురై యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని ఎన్గల్ గ్రామానికి చెందిన గసికంటి ప్రమోద్ (25) అనే యువకుడు ఉపాధి కోసం మూడు సంవత్సరాల క్రితం గల్ఫ్ వెళ్లాడు. అక్కడ కంపెనీలో సక్రమంగా పని లేక చేసిన పనికి డబ్బులు చెల్లించకపోవడంతో స్వగ్రామానికి రెండేళ్ల క్రితం తిరిగి వచ్చాడు. గ్రామంలో కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి గ్రామంలో పత్తి లోడు (హమాలీ) పని చేసి ఇంటికి చేరుకున్నాడు. తల్లి సత్యవతితో కలిసి భోజనం చేసి పడుకున్నాడు. పెళ్లీడుకు వచ్చిన చెల్లికి పెళ్లి చేయలేకపోతున్నానని మనస్థాపానికి గురై ఉరివేసుకున్నాడు. తెల్లవారుజామున లేచి చూసే సరికి ప్రమోద్ ఇంట్లో దూలానికి ఉరివేసుకొని కనిపించాడు. ఇంట్లో ఉన్న తల్లి సత్తవ్వ ఒక్కసారిగా బోరున విలపించడంతో చుట్టు పక్కల వారు వెళ్లి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. కాగా ప్రమోద్ ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్ రాసి తన ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదని పేర్కొన్నాడు. తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. యువకుడు మృతితో ఎన్గల్ గ్రామంలో విషాదం నెలకొంది.

## స్వగ్రామానికి చేరిన గల్ఫ్ మృతదేహం

**- మిన్నంటిన కుటుంబ సభ్యుల రోధనలు**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన బుర్ర గంగాధర్ గౌడ్ (44) అనే యువకుడు గుండెపోటుతో కువైట్ దేశంలో గురువారం మృతి చెందగా, మృతదేహం సోమవారం స్వగ్రామానికి చేరుకోవడంతోకుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గంగాధర్ ఉపాధి నిమిత్తం ఆరు మాసాల క్రితం కువైట్ వెళ్లి అక్కడ పెట్రోల్ బంక్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన తరువాత ఒకసారిగా గుండె నొప్పి రావడంతో కుప్పకూలిపోయాడు. ఇది గమనించిన తోటి స్నేహితులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఉపాధి నిమిత్తం కానరాని దేశం వెళ్లి అక్కడే గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు మణివర్ధన్ (19), కూతురు మణిదీప్తి (10) ఉన్నారు. కుటుంబ సభ్యులు శవ పేటికపై పడి రోధించడం పలువురిని కలిచివేసింది. బాధిత కుటుంబాన్ని జడ్పిటిసి నాగం కుమార్, సర్పంచ్ దేవేంద్ర, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌తోపాటు పలువురు పరామర్శించి, సంతాపాన్ని తెలిపారు.



# నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టి.ప్రవీణ్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన మంజునాథ్‌కు ఐదు రోజుల జైలు శిక్ష పడింది. ఈ మేరకు సోమవారం ఆయనను గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ దుర్వ వెంకటేష్ ముందు హాజరు పరచగా, జడ్జి ఆయనకు ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు సిఐ తెలిపారు.

## అక్రమంగా మద్యం విక్రయించిన వారిపై చర్యలు తప్పవు

**న-ఎక్సైజ్ సిఐ ఎండి. అక్బర్ హుస్సేన్**

జమ్మికుంట, ప్రభాత వార్త:



అక్రమంగా మద్యం విక్రయించిన వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని జమ్మికుంట ఎక్సైజ్ సిఐ ఎండి. అక్బర్ హుస్సేన్ అన్నారు. జమ్మికుంట పట్టణం నుండి హుజురాబాద్ కు వెళ్ళే దారి వద్ద దారి కాపలా నిర్వహిస్తుండగా హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన అంబటి రమేష్ అనే వ్యక్తి వద్ద నుండి 6.3 లీటర్ల మద్యం బాటిళ్ళను, బజాజ్ ప్లాటినం అనే ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ ఎండి. అక్బర్ హుస్సేన్ తెలిపారు. సీజ్ చేసిన మద్యం విలువ ద్విచక్ర వాహనం విలువ రూ. 31,930 ఉంటుందని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మిన నిలువ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐలు రమాదేవి, హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, కానిస్టేబుళ్ళు విశ్వజ్ఞ, రేణుక, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లో భారీ చేరికలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారు. సోమవారం ఎలిగేడు మండలంలో ప్రచారంలో ఉన్న దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చింతల లింగారెడ్డి,డింగి రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కవ్వంపల్లి రాజేశంతో పాటు పెద్ద ఎత్తున యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగురవేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

# సంజయ్ భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తాడు

**బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం**

కోరుట్ల, ప్రభాతవార్త



ఈ శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ కుమార్ ఘన విజయం సాధించబోతున్నాడని సంజయ్ కుమార్ సతీమణి దీప్తిరావు తెలిపారు. పట్టణంలోని 1, 6 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటిలోకి ప్రతి ఓటరు కలుస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ అధికారంలోకి వచ్చాక అందించే సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దారన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులే సంజయ్‌ను గెలిపిస్తాయన్నారు. ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే నాయకుడు సంజయ్‌ని తెలిపారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను ప్రజలు నమ్మి మోసపోకూడదన్నారు. ఈ ఎన్నికల్లో సంజయ్ గెలుపు ఖాయమని ప్రజలంతా కారు గుర్తుకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సంగ మాలతిలింగం, కోఆప్షన్ సభ్యుడు అన్వర్, మాజీ కౌన్సిలర్ గండ్ర శిల్ప, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి గుర్తించి...మరోమారు బిఆర్ఎస్‌ను గెలిపించండి

**-ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి సరోజన**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును నాలుగు సార్లు గెలిచి అభివృద్ధికి ఎళ్ళవేళలా కృషి చేశారాని మరోమారు బిఆర్ఎస్‌కు ఓటు వేసి కోరుట్ల ఎమ్మెల్యేగా తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కల్వకుంట్ల సరోజన ఎన్నికల ప్రచారంలో తెలిపారు. సోమవారం పట్టణంలోని 10వ వార్డులో తనయుడు, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి సరోజన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాదిరిగానే తనయుడు కోరుట్ల నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేస్తారాని బిఆర్ఎస్‌కు ఓటు వేసి సంజయ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కౌన్సిలర్లు గంగాధర్, మన్నెఖాన్, పురుషోత్తం, వనజ, లక్ష్మి లావణ్య, అరుణ, నారాయణ, గజం లక్ష్మి, ఆకుల లక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పార్థివ దేహానికి నివాళులు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గాజర్ల సురేష్ గౌడ్ తల్లి గంగుబాయి సోమవారం మరణించింది. కాగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ కిష్టగౌడ్, మాజీఎంపీటీసీ ఆసిరెడ్డి రాజేశం, రామగౌడ్, జగదీశ్వరరావు, నరేందర్ గౌడ్, జనార్దన్, సాదిక్, రామ్‌రెడ్డి, సత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల సభ్యులతో సమావేశం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో దళిత సంఘాల సభ్యులతో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జువ్వాడి నర్సింగరావు ను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలనే కాకుండా ఇతర స్కీములను అమలు చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొంతం రాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, గ్రామఅధ్యక్షుడు సహదేవ్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్ప ఆలయంలో మాలధారణ

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో 12మంది అయ్యప్పస్వామి దీక్ష తీసుకోగా, ఆలయ అర్చకుడు పాలెపు రాముశర్మ మాలధారణ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఇప్పటి వరకు 69మంది స్వాములు మాలధారణ చేసుకున్నారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్‌లతో పాటూ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఈ నెల 17,18,19వ తేదిల్లో కరీంనగర్‌లోని బిఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 8వ సిఎస్‌కెఐ కప్-2023, కాంటినెంటల్ శోతోకన్ కరాటే డో ఇండియా ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్లకు చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్ అసోసియేషన్ విద్యార్థులు కటా, కుమ్మితే విభాగంలో హర్యానా, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ జట్లతో పోటీ పడి 21పతకాలు సాధించినట్లు కోచ్ రమేష్ తెలిపారు. హేమంత్, శంకర్, బంగారు, వెండి, దుర్గారోహిత్, సాయిచరన్, మధురిమా, బంగారు, కాంస్య పతకాలు, హాసిని రెండు వెండి, సాయి మహా వెండి, విఘ్నేష్ వెండి, కాంస్య, వరుణ రెండు కా ంస్య, బన్నీ కా ంస్య, హస్విన్ కాంస్య, మహావీర్ కాంస్య, దీపక్ కా ంస్య పతకాలు సాధించారు. ఈ పోటీల్లో మొత్తం 5బంగారు. 6వెండి, 10కా ంస్య పతకాలను టోర్నమెంట్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు. పతకాలు సాధించిన కోచ్ అల్లె రమేష్, విద్యార్థులను హీరో సుమన్, తెలంగాణ చీఫ్ వసంత్‌కుమార్‌లు అభినందించారు.

## అక్రమ మద్యం పట్టివేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని గ్రామ శివారులోని ఓ దాబాలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారాన్న సమాచారం మేరకు సోమవారం పోలీసులు దాడులు నిర్వహించి అక్రమ మద్యాన్ని సీజ్ చేసినట్లు మల్లాపూర్ ఎస్సై తెలిపారు. ఇట్టి దాడుల్లో దాబాలో మొత్తం రూ.15వేల విలువైన 18లీటర మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి మద్యం బాటిళ్ళను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఎఫ్ఆర్ఎస్ హాజరులో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

రాయికల్, ప్రభాతవార్త



ఎఫ్ఆర్ఎస్ హాజరులో సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీఈఓ డాక్టర్ జగన్ మోహన్‌రెడ్డికి పీఆర్టీయూ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామియాదవ్ వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్టర్ కాబడిన విద్యార్థుల హాజరు కొన్ని సందర్భాల్లో కొందరికి రావడం లేదని, హాజరు సక్సెస్ ఫుల్ వచ్చి వారందరికీ రిపోర్ట్ చూపించడం లేదన్నారు. అటెండెన్స్ తీసుకోవడానికి సమయం పడుతుందని, గ్రూప్ అటెండెన్స్‌లో సరిగా స్కానింగ్ కావడం లేదని, సమస్యలను పరిష్కరించాలని డీఈఓకు వినతి చేసినట్లు పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కోరుట్లకు పతకాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో నవంబర్ 20న ఇండియన్ పవర్ లిఫ్టింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్ల చెందిన ఎంఏ.హాది 105కేజీల కేటగిరిలో ఫుల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్‌లో, బెంచ్ ప్రెస్‌లో బంగారు పతకాలు సాధించాడు. ఠాకూర్ పృథ్వీరాజ్ సింగ్ 75కేజీ బెంచ్ ప్రెస్‌లో వెండి పతకం, ఓవ్లి బెంచ్‌లో స్ట్రాంగ్మన్ శీర్షిక గెలిచారు. మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన గౌరు సాయిచైతన్య 75కేజీ ఫుల్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్, డెడ్ లిఫ్ట్‌లో బంగారు పతకాలు సాధించారు. 120కేజీ కేటగిరిలో ఫుల్ క్లాసిక్, డెడ్ లిఫ్టిలో బంగారు పతకాలు గెలిచారు. ప్రతిభ కనబర్చిన వారికి తల్లిదండ్రులు, స్నేహితులు, వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఏ.బారీలు అభినందించారు.



# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చీకటి బతుకులే

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటిచందర్**

పాలకుర్తి, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌ను నమ్మి ఓటు వేస్తే చీకటి బతుకులుగా మారుతాయని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తపల్లి, రామారావుపల్లి గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. 55 ఏళ్ల పాటు అధికారాన్ని అప్పజెప్పితే పేదలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల ముందుకు పోతుందని కోరుకంటి చందర్ అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ కష్టాలు వస్తాయని, 3గంటల కరెంట్‌తో ఏం సాధిస్తామని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం ఎదురు చూస్తూ పొలాల వద్ద రాత్రిళ్లు నిద్రపోయిన రోజుల మళ్లీ వస్తాయని కోరుకంటి చందర్ ఆరోపించారు. రామగుండం నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సమాజంలోని సబ్బండ వర్గాల వారికి ఏదో విధంగా కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే రేషన్ కార్డుకు సన్న బియ్యం ఇస్తామని, ఆసరా పెన్షన్లు 5వేలకు పెంచుతామని, వికలాంగులకు 6వేల పెన్షన్, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా అర్హులైన మహిళకు నెలకు 3వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని చందర్ పేర్కొన్నారు. 4వందల రూపాయలకే సిలిండర్ అందిస్తామని ఆయన అన్నారు. ఈ రెండు గ్రామాల్లో కోరుకంటి చందర్ నిర్వహించిన, ప్రజా ఆశీర్వాద యాత్రకు విశేష స్పందన లభించింది. బిఆర్ఎస్‌కు ఓటు వేసి మళ్లీ గెలిపిస్తామని మహిళలు ముక్త కంఠంతో నినాదించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు మల్లెత్తుల శ్రీనివాస్, షేర్ల లక్ష్మిపతితోపాటు నాయకులు కౌశిక హరి, గోపు అయిలయ్య యాదవ్, ఎర్రం స్వామి, మండల అధ్యక్షుడు ఇంజపురి నవీన్, అల్లం రాజయ్య, చింతకింద సత్యనారాయణ, కొప్పు రాజేశంతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలంలోని తుర్కల మద్ది కుంట గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కల్లపల్లి విజయ్ గత కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ విధి విధానాలు నచ్చక తిరిగి బిఆర్ఎస్ పార్టీలోకి వచ్చారు. విజయ్‌కి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి సోమవారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం కెసిఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, తెలంగాణలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని, సంక్షేమ పథకాలు అలాగే కొనసాగాలంటే మరోమారు బిఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా తిరిగి పార్టీలోచేరిన విజయ్ మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి పార్టీ నాయకుని చేత కండువా కప్పించడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చక తిరిగి బిఆర్ఎస్‌లో చేరడం జరిగిందని, ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి గెలుపు కోసం కృష్టపడి పని చేస్తానని అన్నారు. కార్యక్రమంలో కౌన్సెలర్ రేవెల్లి స్వామి, కాశిపాక వాసు, వెన్నం రవీందర్, లవన్, శ్రీధర్ పటేల్ తదితరులున్నారు.

## కరాటే విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాలు అందజేత

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లిలోని శ్రీ సూర్యోదయ బ్రాంచి పాఠశాలలో జపాన్ కరాటే షోటోకాన్ ఫెడరేషన్ సంస్థ తెలంగాణ స్టేట్ ఛీఫ్ ఇన్‌స్ట్రక్టర్, ఎగ్జామినర్ సెన్సాయి ఎంఎస్ పాషా, జిల్లా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పసునూరి అవినాష్‌ల ఆధ్వర్యంలో సోమవారం కరాటే విద్యార్థులకు బెల్టులు, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా 75మంది విద్యార్థిని విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామినేషన్ నిర్వహించి బెల్ట్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థికి బెల్టులు, ప్రశంస పత్రాలు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విశాల్, జాహ్నవి, పవిత్ర, మహిమాన్వితలకు మెరిట్ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ్, చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీనివాస్, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్ఎం శ్యాం సుందర్, పిఇటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం సభ్యులు, పేరిక సంఘం సభ్యులు కొందరు టిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని దీని కారణంగా పార్టీలో మరింత జోష్ పెరిగిందన్నారు. ఇట్టి చేరికలను చూస్తూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమనిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి నాగేష్, నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కుటుంబ అభివృద్ధిలో మహిళా పాత్ర కీలకం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక జగిత్యాలలో ఉన్న ప్రభుత్వ మాతశిశు ఆసుపత్రిలో, ఆడపిల్లలకి జన్మనిచ్చిన తల్లికి సన్మానం చేసి స్వీట్స్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అక్కడ ఉన్న ముగ్గురి మహిళలను ఎంచుకొని వారికి సన్మానం చేసి స్వీట్స్ ఇవ్వడం జరిగింది. తదుపరి వారికి, ఆసుపత్రిలోని సిబ్బందికి బేటి పచావో బేటి పడావో పథకం గురించి వివరించడం జరిగింది. అలాగే మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారు అందించే సేవలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళా సాధికారత బృందం అశ్విని (డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్) గౌతమి (జెండర్ స్పెషలిష్ట్) హేమ (స్పెషల్ లిస్ట్ ఇన్ ఫినాన్స్ లిట్రసి) ఆసుపత్రి సిబ్బంది, తల్లులు పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వాడల్లో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, తాజా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని, దాసరి మనోహర్ రెడ్డితోనే పెద్దపల్లి నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, మూడోసారి మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మనోహర్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని, అనేక రకాలుగా ప్రతి ఒక పథకం ఇంటింటికి చేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## ఇబ్రహీంపట్నంలో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయురాలు సమతారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించిన విషయాన్ని గుర్తించి ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆమె వెంట ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్ నేమూరి లత, నాయకులు జగన్‌రావు, నేమూరి సత్యనారాయణ, కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, రాజేందర్, నరేష్, జింక శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సింగాపూర్ నా గడ్డ.. హుజూరాబాద్ నా అడ్డ..

- నా దమ్ము.. నాధైర్యం.. నా సింగాపూర్ ప్రజలు.
- కాంగ్రెస్ అభ్యర్థి ఓడితల ప్రణవ్ బాబు
- నా ఒక్కగానొక్క బిడ్డను మీ చేతిలో పెడుతున్న తల్లి పద్మశ్రీ

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





వయస్సులో మీ ముందు చిన్నవాడినే.. యూఎస్ఏలో ఉన్నత చదువులు చదివిన సింగాపూర్ ప్రజలతోనే మమేకమై జీవించా లన్నది.. నా చిరకాల వాంచ.. నేను ఎన్నికల ప్రచారంలో గ్రామాలలో తిరుగుతున్నాను.. అనేక చోట్ల ఇద్దరు ఉద్దండుల మధ్య రాజకీయంలోకి నువ్వు ఎందుకు వచ్చావు బిడ్డ.. నీకున్న బలం ఏంటి.. అని అందరు ప్రశ్నిస్తున్నారు..? నేను చిరునవ్వుతోనే సమాధానం ఇస్తున్నాను.. నా దమ్ము.. నా ధైర్యం నా సింగాపూర్ ప్రజలు.. సింగాపూర్ నేను, నా తాత రాజేశ్వర్‌రావు పుట్టి పెరిగిన గడ్డ.. హుజురాబాదే నా అడ్డ అంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబు సోమవారం రాత్రి సింగాపూర్ గ్రామంలో జరిగిన ప్రచార బహిరంగ సభలో మాట్లాడుతూ అందరి ఆశీస్సులు అందుకున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం నుండి వీణవంక మండలంలోని మామిడాలపల్లి, ఇప్పలపల్లి, చల్లూర్, ఎల్బాక, గంగారం, బొంతుపల్లి గ్రామాలలో సుడిగాలిలా పర్యటించి, సాయంత్రం హుజురాబాద్ మండలం మాందాడిపల్లి, తుమ్మనపల్లి, బొర్నపల్లి, ఇందిరానగర్, కొత్తపల్లి గ్రామాలలో ఓడితల ప్రణవ్‌బాబు, ఆయన తల్లి పద్మశ్రీ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వాడివేడిగా ప్రచారాన్ని నిర్వహించారు. సింగాపూర్, తుమ్మనపల్లి గ్రామాలలో ప్రణవ్‌బాబు మాట్లాడుతూ నా తాతలు, తండ్రులు పుట్టిన సింగాపూర్, హుజు రాబాద్ ప్రాంతాన్ని విడిచిపెట్టి ఎక్కడో జీవించా లన్న కోరిక నాలోలేదు.. డబ్బు సంపాదించిలన్న ఆలోచనలు అంతకన్న లేవు.. నా పూర్వీకులు సంపాదించిన ఆస్తులు ఈ జన్మకు నాకు సరిపోతాయి.. భగవంతుడు చల్లగా చూస్తే నా జీవితకాలం హుజురాబాద్ ప్రజలకు సేవ చేయాలన్నదే నా తపన.. నా ఆశయం.. నా ఆకాంక్ష.. పదవులకోసం నేను రాలే.. నా నియోజకవర్గ ప్రజలు ఏ స్వార్దపరుల చేతుల్లో మోసపో వద్దని.. నేటి వరకు మోసపోతు న్నారని ఆవేదనతోనే వచ్చాను.. మీ బిడ్డగా, మీ నీడలో నన్ను, నా కుటుంబాన్ని మీలో మమేకం చేసుకోండి అంటూ అభ్యర్థి ఓడితల ప్రణవ్‌బాబు పేరు పేరున ప్రజలకు దండం పెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం రేపు అధికారంలోకి రాబోతున్నదని, తొమ్మిదోవ తారీఖు నాడు కొత్త ప్రభుత్వం ఏర్పడబో తున్నదని, హుజురాబాద్ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు సంక్షేమ పథకాలను అర్హులైన బడుగు, బలహీన వర్గాల, మైనార్టీల ప్రజలకు అందజేసే బాధ్యత నాది అని ప్రజలకు ప్రణవ్‌బాబు భరోసా ఇచ్చారు. హుజురాబాద్‌లోనే నెలకు 25రోజులు, 24గంటల చొప్పున అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజలకు నాయకుడిగా కాను.. వారికి సేవకునిగా పనిచేస్తానన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు గాలిలో ఆరిపోయే దీపాలని, ఆ రెండు పార్టీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని నాలుగున్నర కోట్ల ప్రజల గుండెల్లో ఎప్పుడో తీర్మానం జరిగిందని ప్రణవ్‌బాబు తేల్చి చెప్పారు. నన్ను ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి, ఆయన మనుషులు నన్ను కేసిఆర్ మనిషి అంటున్నారు.. మరో అవివేకుడు నన్ను కెప్టెన్ సాబ్ మనిషి అంటున్నారు.. నేను ఎవ్వరి మనిషిని కాను... నేను హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మనిషిని, పార్టీలు మారే సంస్కృతి నాకు లేదు అని ఓడితల ప్రణవ్‌బాబు తేల్చి చెప్పాడు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఒక వ్యక్తి 20సంవత్సరాలు నాయకునిగా చలామణి అయ్యాడు. మరో వ్యక్తి ప్రజలనాడిని వంచనకు గురిచేసి సానుభూతి మాటల సన్నాయి నొక్కులతో 23ఏండ్లుగా అధికారంలో ఉండి, ఈ నియోజకవర్గంలో ఈ ప్రాంత ప్రజలకు ఏం చేసాడో.. చెప్పలేని నిస్సాహయాత స్థితిలో

ఉన్నాడని ప్రణవ్‌బాబు ఎద్దేవ చేసారు. వారిని ఇక ప్రజలు నమ్మరు.. మీ నీడలో ఉండే బిడ్డగా ఈ నెల 30న సింగాపూర్ రాజేశ్వర్‌రావు మనమనిగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించబోతున్నారని ప్రణవ్‌బాబు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు కౌరు సుగుణాకర్ రెడ్డి, యాల్లా రాజేశ్వర్‌రెడ్డి, పుల్లూరి కిరణ్, అఫ్సార్, కర్ర భగవాన్‌రెడ్డి, చింతల శ్యాంసుందర్‌రెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, సాహెబ్‌హుస్సేన్, నర్సింహారెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, గ్రామాగ్రామాన ప్రజలు మంగళనీరజానాలు పలికారు.

### నా ఒక్కగానొక్క బిడ్డను మీ చేతిలో పెడుతున్న..

చిన్ననాటి నుండి చక్కటి క్రమశిక్షణతో అంతకు మించిన మానవతవాధిగా ఎదిగి, విధేశాలలో ఉన్నత చదువులు చదివిన, సింగాపూర్ గ్రామాన్ని హుజురాబాద్ గడ్డను కలవరించని రోజు అంటూ ఉండదు.. జీవించడానికి అన్ని వనరులు ఉన్న ఈ ప్రాంత ప్రజలకు ఏదైన మేలు చేసి, వారితోనే జీవించాలంటూ నా బిడ్డకు ఉన్న ఆకాంక్షను గమనించి, ఒక్కగానొక్క బిడ్డ ఓడితల ప్రణవ్‌బాబును మీ అందరి చేతిలో పెడుతున్నాను. ఇక ఈ బిడ్డ మీ బిడ్డే అంటూ ప్రణవ్‌బాబు తల్లి పద్మశ్రీ సింగాపూర్ గ్రామంలో చేతులెత్తి ప్రజలకు నమస్కరించారు. ప్రణవ్‌బాబును రాజకీయంగా ఆశీర్వదించండి.. ఈ బిడ్డ ఉన్నత విద్యావంతుడు, మీకు సేవ చేయడానికే నా కుటుంబాన్ని ఈ గ్రామానికి తీసుకువచ్చాడు. నా బిడ్డకు రాజకీయ కుట్రలు, కుతంత్రాలు తెలియవు.. మీ అందరి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలి.. మీ అందరి పిల్లలు ఉన్నత చదువులు చదవాలి.. అందరు జీవితంలో ఏదో ఒక స్థాయిలో ఉపాధి పొందాలి.. వారి అందరి కుటుంబాలలో సంతోషం కనిపించాలన్న తపనతో నా బిడ్డ నాకు నచ్చచెప్పి మీ చెంతకు తీసుకువచ్చాడు.. మీ అందరు పెద్ద మనస్సుతో ఓడితల ప్రణవ్‌బాబు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చేతి గుర్తుకు ఓటు వేసి ఈనెల 30న ఆశీర్వదించండి అంటూ పద్మశ్రీ ఆశేశంగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేసారు.

# సేవ చేస్తాను...అవకాశం ఇవ్వండి

### -కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని నన్ను ఆశీర్వదించిన గెలిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట, డబ్బా, వర్షకొండ, కొమటికొండాపూర్, ఎర్దండి, కోజన్ కొత్తూర్, కేశాపూర్ గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఉన్న ఆంశాలను ప్రజలకు వివరించారు. ఒక్కసారి ఆవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కోరుట్ల నియోజకవర్గంలో తన తండ్రి స్వర్గీయ రత్నాకర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప మరేమి జరగలేదని బంగారు తెలంగాణ అని చెప్పి బాకీల తెలంగాణగా సిఎం కెసిఆర్ మార్చాడాని తెలిపారు. కెసిఆర్ అసమర్థత పాలనకు ప్రజలు విసిగిపోయారాని రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో ప్రజలు గెలిపించాలని వేడుకున్నారు. డబ్బా గ్రామంలో పూదరి నర్సాగౌడ్ ఆధ్వర్యంలో గౌడ కులాస్థులు కాంగ్రెస్‌లో చేరగా వివిధ గ్రామాల్లోని బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కూడ కాంగ్రెస్‌లో చేరగా వారికి జువ్వాడి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి లింగారెడ్డి, కొమొరెడ్డి కరంచంద్, కంతి మోహన్‌రెడ్డి, గూడ శ్రీకాంత్, నషీర్ బాయ్, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్, జాన శంకర్, ప్రభాకర్, లింగన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.



## మెట్‌పల్లి వార్త



# వెల్లుల్లలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ నాయకులు జువ్వాడి రజిని ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలోనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని బిఆర్ఎస్ పాలనలో అవినీతే తప్ప అభివృద్ధి జరిగిందేమి లేదని చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోగిటి అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి, నూతుల పెద్దరాజరెడ్డి, నుతుల అనిరెడ్డి, గోపిడి అక్కపెల్లి సంజీవ్, శేఖర్, గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి సీనియర్ నాయకుడు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :




బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వ్యవహరించిన పట్టణానికి చెందిన సాంబారి ప్రభాకర్ ఇటీవల బిజెపి పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసింది. సోమవారం రాష్ట్ర పురపాలకశాఖ, ఐటి శాఖ మంత్రి కెటిఆర్ సమక్షంలో కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ సాంబారి ప్రభాకర్‌కు పార్టీ కండువ కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ మేరకు సాంబారి ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఆయనతో పాటు ఆయన అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# సంజయ్‌కు మద్దతుగా ప్రచారం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌కు మద్దతుగా మున్సిపల్ వైస్‌చైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. డా.కల్వకుంట్ల సంజయ్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తాడాని ఆయనను ఎన్నికల్లో గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎనుగందుల వనజ, గంగాధర్, నాయకులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా, బర్ల అర్జున్, జాజాల రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సర్వసభ్య సమావేశం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామ్మోహనచారి తెలిపారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు, అనాధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొనాలని వారు తెలిపారు.

# రిటైల్ వ్యాపారస్తులకు అండగా ఉంటా

**- కూరగాయల మార్కెట్ మరింత అభివృద్ధి చేస్తాం**
**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రాంతంలోని కూరగాయల మార్కెట్‌లో మరిన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గోదావరిఖని కూరగాయల మార్కెట్‌లోని మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ గొప్ప పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి సామాజిక వర్గ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. 55 ఏళ్ల ఏలించిన కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు, ఆత్మహత్యలు తప్ప ఏమి కనిపించవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ 14 సంవత్సరాలు పాటు తెలంగాణ ఉద్యమం కోసం పోరాడారని, కేవలం పదేళ్ల కాలంలోనే రాష్ట్రాన్ని పచ్చని పంట పొలాలతో సస్య శ్యామలంగా తీర్చిది ద్దారని ఆయన అన్నారు. అంతేగాకుండా ఇంకా మరికొన్ని సంక్షేమ పథకాలను రూపకల్పన చేస్తున్నారని ఆయన అన్నారు. సన్న బియ్యం, రూ.400లకే గ్యాస్ సిలిండర్, కెసిఆర్ బీమా ఇంటింటికి దీమాతోపాటుగా మరెన్నో పథకాలను బిఆర్ఎస్ మేనిఫెస్టోలో రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర సుబిక్షంగా ఉండాలంటే మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడంతోనే సాధ్యమవుతుందని అన్నారు. కాగా స్థానిక మార్కెట్‌లోని రిటైల్ వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నానని, పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని ఆయన తెలిపారు. మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తనదేనని ఎమ్మెల్యే తెలిపారు. ఏ కష్టం వచ్చిన ఏ ఇబ్బంది వచ్చిన తాను అండగా ఉండి, సహాయ, సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఎన్నికల టూరిస్టులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని గొప్ప పాలనతో ప్రజా సంక్షేమానికి ఆరాట పడుతున్న కెసిఆర్‌కు మద్దతుగా నిలిచి మూడోసారి ముఖ్యమంత్రి పదవీని పట్టం కట్టాలని ఆయయన కోరారు. నవంబర్ 30న జరిగ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అడ్డాల స్వరూప రామస్వామి, కమిటీ బాధ్యులు సంపత్, సంపత్ రెడ్డి, పలువురు నాయకులు నూతి తిరుపతి, నీరటి శ్రీనివాస్, ముప్పిడి సత్యప్రసాద్, యాకుబ్, వీరాలాల్, శశిభూషణ్, పద్మక్క, జ్యోతి, పోచమ్మ తదితరులున్నారు.

# ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

**-పలు గ్రామాల్లో**
**కేంద్ర సాయుధ బలగాల కవాతు**

కోనరావుపేట, ప్రభాతవార్త

తెలంగాణ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్సై డి.అంజనేయులు కోరారు. సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల, నిజామాబాద్, మంగళ్లపల్లి, కనగర్తి గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో ప్రధాన వీధుల గుండా కవాతు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అంజనేయులు మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును వేసేందుకు పోలీసులు బలగాలు భద్రత కల్పిస్తామనే నమ్మకాన్ని కలిగించేందుకే కవాతును నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందనీ, ఆ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సందర్భంగా నియామావళిని ఉల్లంఘిస్తే కేసులు, బైండోవర్‌లు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, నాయకులు పోలీసులకు సహకరించాలన్నారు. గ్రామాల్లో, పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికలకు విఘాతం కలిగేవిధంగా ఏమైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఓటర్లకు ఏమైనా సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# హనుమంతునిపేలో పిఆర్ఎ కార్యక్రమం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాణ కేంద్రం రామగిరి ఖిల్లా ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్శిటీ నుంచి గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం (ఆర్ఎడబ్ల్యూఇపి) కోసం వచ్చిన విద్యార్థులతో హనుమంతునిపేట గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పిఆర్ఎ కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లారెడ్డి యూనివర్శిటీ నుంచి వచ్చిన బిఎస్సి అగ్రికల్చర్ చదువుతున్న 13 మంది విద్యార్థులను హనుమంతునిపేట గ్రామానికి ఇచ్చింది. ఈ విద్యార్థులు గ్రామంలో మూడు నెలల పాటు రైతులతో మమేకమై రైతులు వివిధ పంటల్లో చేపడుతున్న వ్యవసాయ పనులను రైతుల దగ్గర నేర్చుకుంటూ రైతులకు కూడా సలహాలు, సూచనలు ఇచ్చి కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా శాస్త్రవేత్తల సహకారంతో రైతులకు ఇవ్వడం జరుగుతుంది. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పంటల మీద విద్యార్థులు అవగాహన పెంచుకొని రైతు చేసే వ్యవసాయ పనుల గురించి పూర్తిగా తెలుసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ఉద్యాన వర్సిటీ మాజీ డైరెక్టర్ డాక్టర్ జి.శ్రీహరి, మండల వ్యవసాయాధికారి అలివేణి, కృషి విజ్ఞాణ కేంద్రం ఉద్యాన వన శాస్త్ర వేత్త, హనుమంతుని పేట ఇన్‌ఛార్జి భాస్కర రావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మల్లారెడ్డి వ్యవసాయ వర్సిటి ఇన్‌ఛార్జి యుగంధర్, కృషి విజ్ఞాణ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి.వినోద్‌కుమార్, ఎఈవో స్పందన, సెక్రటరీ శ్రావణ్, ఇతర శాఖ అధికారులు, రైతులు మాధవ రావు, గన్నమనేని కిషన్ రావు, మేకల శ్రీనివాస్, రాజయ్య తదితరులున్నారు.

## కోర్టు ఆవరణలో.. న్యాయవాదులకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో ప్రతులను అందజేసిన అడ్వకేట్ సదయ్య..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కొద్ది రోజుల్లో జరగబోతున్న రాష్ట్ర అసెంబ్లీ శాసన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెండు రోజుల క్రితం విడుదల చేసిన మ్యానిఫెస్టోలో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులకు సంబంధించి ఇచ్చిన హామీల ప్రతులను సోమవారం హుజురాబాద్ బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు, అడ్వకేట్ మొలుగూరి సదయ్య మ్యానిఫెస్టో ప్రతులను న్యాయవాదులకు అందజేసారు.

- న్యాయవాదుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తాం.. - ఐదు సంవత్సరాల లోపు ప్రాక్టిసింగ్, జూనియర్ న్యాయవాదులకు ప్రతినెల 5000 రూపాయల గౌరవ భృతి ఇస్తాం..- యువ న్యాయవాదులకు ప్రత్యేక ఇనిస్టిట్యూట్ ద్వారా శిక్షణ ఇప్పిస్తాం.. - బార్ కౌన్సిల్‌కు ప్రభుత్వం ప్రతి సంవత్సరం వంద కోట్ల రూపాయల కేటాయింపు- న్యాయవాదులకు భీమా పథకం కింద 5లక్షల రూపాయలు, వారి కుటుంబ సభ్యులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందించేందుకు హెల్త్ కార్డులు జారీ చేస్తాం.. - ఎస్సి, ఎస్టి, బిసి న్యాయవాదులకు జిపి (గవర్నమెంట్ ప్లీడర్), పిపి (పబ్లిక్ ప్రాసిక్యూటర్), ఎజిపిలుగా సమాన అవకాశాలు కల్పిస్తాం.. - 41 సిఆర్‌పిసిలో సవరణలో తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తాం..

- అర్హులైన ప్రతి ప్రాక్టిసింగ్ న్యాయవాదికి ఇండ్ల స్థలాలు కేటాయిస్తాం అంటూ కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన ఎన్నికల మ్యానిఫెస్టో వాగ్దానాలను, వకిల్ సదయ్య పంపిణీ చేసారు.




# ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారు

**- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలోని 22వ వార్డులో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలతా మా వెంటే ఉన్నారని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి, పట్టణంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని, దీంతో ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని ఆమె పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో ప్రవేశ పెట్టారని, సంక్షేమ పథకాలటను ఇంటింటికి వివరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను వివరంగా ప్రతి ఇంటికి తెలియజేస్తూ, సంక్షేమ పథకాలతో రాబోయే రోజుల్లో జరిగే అభివృద్ధి గురించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ రేవెల్లి స్వామి, కో ఆప్షన్ సభ్యులు ఫహీమ్, ఉప్పు రాజ్‌కుమార్, దాసరి సతీస్, తాజ్ తదితరులున్నారు.

# రాష్ట్రంలో75శాతం మందికి గొర్రెల పంపిణీతో లబ్ధి పొందారు

**- బిఆర్ఎస్‌తోనే యాదవుల సంక్షేమం**
**- ఓదెల మల్లన్న దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




బిఆర్ఎస్ పార్టీతోనే యాదవుల సంక్షేమం జరిగిందని ఓదెల దేవస్థానం చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాంసం ఉత్పత్తులను పెంచాలని యాదవులకు గొర్రెల పంపిణీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందని గుర్తు చేశారు. యాదవులకు 75శాతం మందికి గొర్రెల పంపిణీ చేశారని, ఎన్నికల అనంతరం మిగిలిన 25శాతం మందికి గొర్రెలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. రాజకీయంగా రాష్ట్రంలో ఐదుగురికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిన సామాజిక న్యాయం చేసిందని అన్నారు. రైతు బంధు పథకం ద్వారా యాదవులకు మేలు జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రంలో యాదవ ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించిన బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని యాదవులకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో యాదవ నాయకులు ఆవుల కిషన్ యాదవ్, అర్కటి రామస్వామి యాదవ్, పాలేటి కొమురయ్య యాదవ్, సలేంద్ర రాములు యాదవ్, నరల అంజయ్య యాదవ్, పెగడ శ్రీనివాస్ యాదవ్, బత్తుల లింగయ్య యాదవ్, పోలు రాజయ్య యాదవ్, సలేంద్ర కొమురయ్య యాదవ్, అట్ల సాగర్ యాదవ్ తదితరులున్నారు.

# సిఎం కేసిఆర్ బహిరంగ సభ జోష్‌తో.. దూసుకుపోతున్న ఎన్నికల ప్రచార హోరు

- కారు.. గేరు మార్చిన కౌశిక్
- జంప్ జిలానీలపై ప్రగతిభవన్ డేగా కన్ను.. గడప దాటితే ఇక బిఫాంలు కట్



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది అన్ని రాజకీయ పార్టీలు ప్రచారాలలో ఎవరి దారిన వారు దూసుకుపోతున్నారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదానంలో ఈ నెల 17న శు క్రవారం రోజున జిల్లాలో జరిగిన మూడు ప్రజా ఆశీర్వాద సభలో అత్యధిక జనం తరలివచ్చిన బహిరంగ సభ జమ్మికుంట కావడం.. ఆ జోష్‌లో ముఖ్యమంత్రి కేసిఆర్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలని అభినందించడంతో.. నియోజకవర్గంలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన అనుచర బిఆర్ఎస్ శ్రేణులు అదే జోష్‌లో పగలు, రేయి అనకుండా 5మండలాల పరిధిలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపొతున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన ప్రచార జోష్‌తో ఆదివారం మహా చండీయాగం, ప్రత్యేక హోమాలు నిర్వహించిన పాడి కౌశిక్‌రెడ్డి ఒక్కసారిగా కారు.. గేరు మార్చి టాప్‌స్పీడ్‌లో దూసుకుపోతున్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని అనేక గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులు సుడిగాలిలా పర్యటించి, ప్రజలతో మాట్లాడుతూ ఆయన మాట తీరును పూర్తిగా మార్చుకున్నారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వ అధికారులను గానీ, ప్రజా ప్రతినిధులను గానీ, వాళ్లను కళ్లకు అద్దుకుంటానని కౌశిక్‌రెడ్డి ప్రజలకు తెలియజేస్తూ అందరిలో కలిసిపోతూ ప్రచార హోరు సాగిస్తున్నారు. ప్రతిపక్ష పార్టీల వారు ప్రజల వద్ద సానుభూతి పొందడానికి తనపై అసత్య ప్రచారాలు చేస్తూ, పబ్బం గడుపుకుంటున్నారని, కౌశిక్‌రెడ్డి అన్నారు. అదే విషయానికి వస్తే ఆదివారం రాత్రి కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో ఒక పార్టీకి చెందిన కార్యకర్త వేదికపైకి ఎక్కి తనకు జరిగిన అన్యాయాన్ని పట్టించుకుని ఈ నాయకుడు ఓట్లు అడగడానికి ఎందుకు వచ్చావు.. అంటూ వేదికపై నిలదీసాడు.. అయిన వారికి జరగుతున్న సంఘటనలను చేతకాని దద్దమ్మలు తనకు అనువదిస్తున్నారని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు.

**1000 కోట్లు తేవడం.. నియోజకవర్గంలో అభివృద్ధి ప్రారంభించడం నా పని..** ఎన్నికల అనంతరం రాష్ట్రంలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కేసిఆర్ హైట్రిక్ ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టబోతున్నాడని, మీ అందరి ఆశీస్సులతో హుజురాబాద్‌లో ఎమ్మెల్యేగా గెలిచిన మరుక్షణమే.. 90రోజులలో ముఖ్యమంత్రి కాళ్లు పట్టుకుని అయిన వెయ్యి కోట్ల రూపాయల నిదులు తీసుకువచ్చి ఇప్పటికి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసిన పనులను ఆయా గ్రామాలలో ప్రజల చేతుల మీదుగానే



ప్రారంభింపజేస్తానని కౌశిక్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇస్తున్నాడు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అధికారం కోసం పగటి కలలు కంటున్నారని.. వారి కలలు కలలుగానే మిగిలిపోతాయని కౌశిక్‌రెడ్డి జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేగా గెలుపొంది మూడు సంవత్సరాలు కావస్తున్న మొఖం ఎత్తి చూడనోడు.. మూడు సీట్లయిన రానోడు.. ముఖ్యమంత్రిని అయితానని ప్రజలను నమ్మిస్తూ, గాలిలో దీపం పెడుతూ గాలిలో తిరుగుతున్నాడని, కౌశిక్‌రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. 50సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ గెలుపు చూడని ఈ ప్రాంత ప్రజలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రజలను నమ్మబలుకుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని కౌశిక్‌రెడ్డి రెండు ప్రతిపక్ష పార్టీలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.

**జంప్ జలానీలపై ప్రగతిభవన్ డేగా కన్ను..** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన నాటి నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నుండి సమిష్టిగా గ్రామాలలో, పట్టణాలలో అభివృద్ధి పనులు చేసుకున్న ప్రజలు కేసిఆర్ ప్రభుత్వంపై సానుకూలంగా ఉండి, మళ్లి ఆ మహానుబావుడే కేసిఆర్ రావలంటూ పల్లెల్లో.. పట్టణాలలో ఆయన గెలవు కోసం ప్రజలు భగవంతున్ని ప్రార్థిసు ంటే...? 10సంవత్సరాలుగా పార్టీలో పదువులు పొంది, బిఫాంల ద్వారా కేసిఆర్ బొమ్మతో గెలుపొంది, కొంత మంది ఈ ఎన్నికల్లో సొమ్ము చేసుకోవాలన్న దురుద్దేశంతో ప్రతిపక్ష రాజకీయ పార్టీలతో మంతనాలు జరిపినట్లు..? ఇంకా జరుపుతున్నట్లు రాష్ట్ర ప్రగతిభవన్ నిఘా నేత్రాల దృష్టికి హుజురాబాద్ పరిస్థితులు ఇంటలిజెన్స్ వర్గాలు అందించడంతో ఆ నాయకులపై గట్టి నిఘా పెట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. పార్టీకి ద్రోహం చేసే నేతలపై వారి తోకలను కట్ చేయడానికి ప్రగతి భవన్ నిఘా వర్గాలు డేగా కళ్లతో నిఘా వేసి చూస్తున్నాయి. అలాంటి వారికి ఇక ఎప్పుడు బిఫాంలు ఇవ్వకుండా వారు చేసిన తప్పిదాలను వారి క్షేత్ర పరిధిలో ప్రజలకు తెలియజేసే విధంగా పార్టీ వర్గాలు ముందుకు సాగుత్నుట్లు తెలుస్తుంది.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి జీవన్‌రెడ్డి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట మండలం మోతు ్కలగూడెం, మడిపల్లి, కోరపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి, జమ్మికుంట సిఐ బార్పాటి రమేష్, ఎస్సైలు పరిశీలించారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది పై స్థాయి అధికారులు గతంలో సమస్యాత్మకంగా మారిన పలు పోలింగ్ కేంద్రాలను పరిగణలోకి తీసుకుని, పోలింగ్ కేంద్రాలను, పరసరాలను పరిశీలించారు. గ్రామాలలో గతంలో ఎన్నికల జరిగిన రోజులలో విధులకు ఆటంకాలు జరిగిన, ఆనాటి సంఘటనల ఆధారంగా ఇప్పటి బాధితులను పరిగణలోకి తీసుకుని, వారి కదలికలపై పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారు. నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగే



విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఏసిపి జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, శ్రీధర్, రాజేష్‌లతు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాల కోసం కేసిఆర్ ప్రత్యేక ప్రణాళిక

- యువత ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమల స్థాపనకు కృషి
- రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రానున్న తరాల భవిష్యత్ కోసం సిఎం కెసిఆర్ ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి యువత అభివృద్ధి చెందాలని కెసిఆర్ ఉన్నారని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం సింగరేణి ఆర్జీ 1 సిహెచ్‌పి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలన్న... రాష్ట్ర ప్రజల సంక్షేమంగా వృద్ధికిలోకి రావాలన్న, రాష్ట్ర ప్రజలు ఏకతాటిపై వచ్చి బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సిఎం కెసిఆర్ కేవలం 10 ఏళ్లలోనే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం మూడు గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పకనే చెబుతూ వారి మోసపూరిత కుట్రలను రైతులు గమనించాలని పిలుపునిచ్చారు. కానీ సిఎం కెసిఆర్ 24గంటల పాటు నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తూ రైతుల జీవితాల్లో సంతోషం, వెలుగులు నింపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడూ కూడా ప్రజల సంక్షేమం కోసం, అదేవిధంగా సింగరేణిలో మహిా కార్మికుల కోసం ఆలోచన చేయలేదని ఆరోపించారు. టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత సహకారంతో సింగరేణి సంస్థలో మహిళలకు పని చేసే అవకాశం దక్కిందని ఆయన అన్నారు. కార్మికులకు వడ్డీ లేకుండా 10లక్షల రుణం అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతాంగ సంక్షేమం కోసం కెసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి, పచ్చని పంట పొలాలతో రాష్ట్ర మంతా సస్యశ్యామలంగా మారిందని ఆయన అన్నారు. చంద్రబాబు, వైఎస్ఆర్ నిర్లక్ష్యంతోనే సింగరేణి కార్మికులు అనేక హక్కులు కొల్పోయారని, కానీ సిఎం కెసిఆర్ నేతృత్వలో కొల్పోయిన హక్కులతోపాటు మరికొన్ని డిమాండ్లు, సంక్షేమ పథకాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్ తరాల బాగు కోసం కెసిఆర్ మరల ముఖ్యమంత్రిగా పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ విడుదల



చేసిన మేనిఫెస్టోను కార్మికులకువివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. కార్మిక సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్మికులు ఏకతాటిపైకి వచ్చి బిఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలిపించి, రాష్ట్ర అభివృద్ధికి భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, గండ్ర దామోదర్ రావు, జావిద్ పాషా, కనకం శ్యాంసన్, దాసరి శ్రీనివాస్, మధుగిరి మల్లేష్, వడ్డిపల్లి శంకర్, మండల రమేష్ గౌడ్, మల్లారెడ్డి, పుట్ట రమేష్, సాధన కుమార్, సుభాష్, సదానందం, నర్సయ్య, తిరుపతి, మల్లయ్య తదితరులున్నారు.

# అభివృద్ధి చేస్తా ఆదరించండి

- టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సంక్షేమ ఫలాలు - మహిళలకు పెద్దన్న సిఎం కెసిఆర్
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గాన్ని ఇంకా ఎంతో అభివృద్ధి చేస్తానని రెండవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ,సోమన్‌పల్లి,సంఘంపెల్లి,హబ్సీపూర్,తక్కల్లపెల్లి గ్రామాల్లో జగిత్యాల ఎమ్మెల్యే,బిఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్‌కుమార్ సోమవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి బిఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెండోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన కార్నరల్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షానే ఉంది.పెంచిన పెన్షన్‌లు,కళ్యాణలక్ష్మి,ఒంటరి మహిళలు,బిడి కార్మికులకు పెన్షన్‌లు,బడుల్లో సన్నబియ్యంతో మద్యాహ్న బోజనం వంటి పథకాలే బిఆర్ఎస్ పేదల పక్షపాతి అని రుజువు చేస్తున్నాయి.60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్,40 ఏండ్ల నుండి ఉన్న జీవన్‌రెడ్డి పేదల గురించి ఎందుకు ఆలోచించలేదు.పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సహాయం చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదు.మేం పదేండ్ల నుండి కళ్యాణలక్ష్మి అమలు పరుస్తుంటే మీకు ఇప్పుడు యాదికచ్చిందా ఇన్నేండ్లేంచేసిండ్రని ప్రశ్నించారు.ఏ దిక్కూలేని ఒంటరి మహిళలకు రూ.2 వేల ఫించన్ ఇస్తున్నామని గతంలో వీరిని ఎవరూ పట్టించుకోలేదన్నారు.ఎవరూ అడుగకున్నా రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పెన్షన్ రాని మహిళలందరికీ సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా పెన్షన్ అందిస్తామని, ఎటువంటి ఆధారం లేని వారికి కెసిఆర్ భీమా పేరుతో రూ.5 లక్షల భీమాను అందిస్తామన్నారు.గుట్రాజ్‌పల్లి నుండి గొల్లపల్లి వరకు రోడ్డు వేయించాము.బ్రిడ్జిని నిర్మించాము.గతంలో కరెంటు ఎట్లుండెనో అందరు గుర్తుంచుకోవాలి.కరెంటు కష్టాలు మల్లా రావద్దంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలి.జగిత్యాల నియోజకవర్గంలో అన్ని గ్రామాలను,అన్ని వర్గాలను అభివృద్ధి చేశాము.మేము ఉత్త విషయాలు చెబుతలేము.చేసిన పనులు కండ్ల ముందే కనపడుతున్నాయి.చేసిందే చెబుతున్నాం.చెప్పింది చేసి చూపిస్తాం అన్నారు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్‌రావు, ఎల్ల రెడ్డి, సందీప్‌రావు, దావ సురేష్,బాల ముకుందం, రవీంధర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంథని బాలికల కళాశాలను సందర్శించి జిల్లా అధికారి

**మంథని రూరల్ - ప్రభాతవార్త:** మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను సోమవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పన సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల హాజరుశాతం నమోదు, సిలబస్‌తో ఇతర అంశాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలకు రాని విద్యార్థుల ఇంటికి వెళ్లి మాట్లాడాలన్నారు. అనంతరం ప్రిన్స్‌పాల్ సలీమ్ అధ్యాపకులు జిల్లా విద్యాధికారిని సన్మానించారు.



# అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బంది ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్ గణేష్





**కరీంనగర్ ప్రభాతవార్త:** డిసెంబర్ 3న ఎస్సారార్ కళాశాలలో కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, చొప్పదండి నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు సిద్ధం చేసిన ఎస్సారార్ కళాశాలలో పకడ్బంది ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కేంద్ర ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్ గనేష్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ డిగ్రీ, పీజీ కళాశాలలో డిసెంబర్ 3న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ అబ్జర్వర్ ఎ.సతీష్ గణేష్, సాధారణ పరిశీలకులు డాక్టర్ సి.ఆర్.ప్రసన్నలు పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలో కౌంటింగ్ కేంద్రం కొరకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించిన పరిశీలకులు సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు కౌంటింగ్ కేంద్రంలోనికి ప్రవేశించడానికి ప్రతి నియోజకవర్గం వారిగా వేరు వేరు ప్రవేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో పనిచేసే సిబ్బంది అందరికీ ఫోటో గుర్తింపు కార్డులు ఉండేలా చూడాలని సూచించారు. కౌంటింగ్ పూర్తి చేసుకున్న ఈవిఎంలను కళాశాలలో ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూంకు తరలించి క్రమసంఖ్య ప్రకారం నిలువ చేసేలా చూడాలని తెలిపారు. కళాశాలలో టాయిలెట్, మంచినీరు వంటి కనీస మౌళిక సదుపాయాలు ఉండేలా చూడాలని, విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలని తెలిపారు. కళాశాలలో నియోజకవర్గం వారిగా చేపట్టిన ఏర్పాట్లను గురించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలకులకు మ్యాప్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి, చోప్పదండి, కరీంనగర్ రిటర్నింగ్ అధికారులు ప్రఫుల్ దేశాయ్, కే.మహేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్, రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చొప్పదండి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** కరీంనగర్ కమీషనరేట్‌లో గల చొప్పదండి పోలీస్ స్టేషన్‌ను శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్న్చ, వాహన తనిఖీలులు నిర్వహించి ఓటర్లకు భద్రతా భావాన్ని కలిగించాలని, పాత ఎన్నికల నేరస్థులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సామంతో, పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరిచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి బాధ్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని, జైలు శిక్ష కూడా విధించబడుతుందని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే ప్రయత్నం చేసిన లేదా పాల్పడిన చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావాళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌ఓ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఉపేంద్రచారి, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



**జూలపల్లి,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత పాలకులు ప్రయోజనాల కోసం పనిచేశారని,30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని అన్నారు. 95 శాతం ఓట్లు మెజారిటీతో గెలిపించాలని కోరారు. సంఖ్యాపరంగా టిఆర్ఎస్‌లో ఉన్న మంది ఏ పార్టీలో లేరని మన పార్టీ బలాన్ని గుర్తింపు తెచ్చేలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్, గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్,కంది చొక్కా రెడ్డి,నల్ల మనోహర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మొగురం రమేష్,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,బిఆర్ఎస్ కార్యకర్తలు,గ్రామ శాఖ అధ్యక్షులు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మగువ కిట్టీ ఆధ్వర్యంలో
# కార్తీక మాసం వన భోజనాలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలో మగువ చిట్టి ఆధ్వర్యంలో కార్తీక మాసం పురస్కరించుకొని వన భోజనాలు ఏర్పాటు చేశారు. కార్తీక మాసంలో శివునికి పూజించడం విశేషం కావున ఉసిరి చెట్టుని పూజించి ఉసిరి చెట్టు కింద వన భోజనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు ఒక్కక్కరూ ఒక రకం వంటలు ప్రత్యేకంగా ఇంట్లో చేసి తీసుకొని రావడం విశేషం. ప్రతి సంవత్సరం ఇలా వనభోజనాలు చేసుకోవడం మాకు ఎంతో సంతోషం కలిగిస్తుంది. ఈ కార్యక్రమంలో కిట్టీ నిర్వాహకులు చకిలం స్వప్న, శ్వేత, రాధ, ఝాన్సీ, శాలిని, సాహితీ, కృష్ణవేణి, ప్రవాళిక, సంధ్య, లావణ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం

- భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణాలు
- కార్తీక సోమవారం కావడంతో ఆలయం ముందు దీపాలు వెలిగించిన మహిళలు





**వేములవాడ, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం భక్తులతో జనసంద్రంగా మారింది. కార్తీక మాసం సోమవారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. భక్తులతో ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. భక్తులతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. పవిత్ర ధర్మగుండంలో భక్తులు పుణ్య స్నానాలను ఆచరించి క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ కట్టలో తలనీలాలు సమర్పించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వత్రాలు జరిపించుకున్నారు. ఆలయం ముందు రావి చెట్టు వద్ద మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత

- ఆపద సమయంలో 1098 ఉచిత నెంబర్‌ని వినియోగించుకోవాలి
- జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సోమవారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ



కమిషన్ వారి సూచన మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలో బాలల హక్కుల రక్షణ గురించి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ కాలనీలో గల బాలసదానంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి పాల్గొని ముఖ్యమైన బాలల హక్కులు జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు గురించి అవగాహన కల్పించారు. బాలల హక్కుల రక్షణ అందరి బాధ్యత అని అన్నారు. పిల్లలు అందరు అన్ని హక్కులను వినియోగించుకొని ఉన్నత స్థానాకి ఎదుగాలని అన్నారు. ఎదైనా ఆపద ఉంటే చైల్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్‌ను సంప్రదించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, బాలసదానం సూపరింటెండెంట్ సంతోష్, బాలల రక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 విభాగం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాల మైదానంలో ముందు బహిరంగ సభలు.. కళాశాల గదుల్లో .. నిత్యం దోపిడిలు

**- 10లక్షల రూపాయల మేర పలు రకాల వస్తువుల దోపిడి.**

**-విద్యార్థి సంఘాల ఆందోళన..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:






కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల మైదనంలో గత 20రోజులుగా మైదానంలో రాజకీయ పార్టీ బహిరంగ సభలు జరుగుతూనే ఉన్నాయి.. వెనుకల ఉన్న కళాశాల భవన గదుల్లో దొంగలు గదులలో ఉన్న ఫ్యాన్లు, బీరువాలు, కరెంట్ వైర్లు, కంప్యూటర్లు, బెంచీలు, సైన్స్ ల్యాబ్‌లోని పరికరాలు, అత్యంత విలువైన లైబ్రరి పుస్తకాలు, లక్షలాది రూపా యల విలువ చేసే జిమ్‌కు సంబంధించిన స్పోర్ట్స్ పరికరాలు దొంగతనానికి గురైనట్లు విద్యార్థి సంఘాల నాయకులు పర్లపల్లి నాగ రాజు, పసునూటి శివ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్‌ను నిలదీసారు. గత వారం రోజుల క్రితమే దొంగ తనం జరిగిందని, పరిక రాలు ఎత్తుకపోయే విష యాన్ని గమనించి మరిన్ని పరి కరాలు గదుల నుండి తీసుకు వచ్చి ఆఫీస్ గదిలో భద్రపర్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ విద్యార్థి సంఘ నాయకులకు తెలిపారు. కళాశాలలో 10లక్షల పై చిలుకు విలువ చేసే వస్తువులు దోపిడి గురైనప్పుడు పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని, విద్యార్థి సంఘ నేతలు ప్రిన్సిపల్‌ను నిలదీసారు. ఇంత సంఘటన జరిగిన కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహ రిస్తున్నాడని విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేసా రు. గత 20 రోజుల ఉండి కళాశాల మైదా నంలో పలు పార్టీలకు చెందిన సభల కోసం రేయి బగళ్లు స్టేజిలు నిర్మించుకోవడం, సభలు జరగడం ముందు జరగు తుండగా, వెనుకలా ఉన్న గదులలో దొంగతనాలు జరగడం అందరిని ఆశ్చ ర్యాన్ని ముం చెత్తింది. విద్యార్థి సంఘ నాయకులతో కలిసి ప్రిన్సిపల్ కళా శాల గదులను పరిశీ లించగా, చెత్త, చెదారం, పిచ్చి మొక్కలతో పాములు సంచరి స్తున్నాయని విద్యార్థి సంఘ నేతలు వాపోయారు. ప్రిన్సిపల్ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంపై పలు అనుమనాలు విద్యార్థి సంఘ నాయకులు వ్యక్తం చేసారు. తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేసి, జరిగిన దొంగతనాలపై చట్టపరమైన విచారణ జరిపిం చాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసాయి. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థి గట్టు సాయిరాం, కిరణ్, నవీన్, గణపతిరెడ్డి, శ్రీకాంత్‌తో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్ము రేపుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల బ్లాక్ చౌరస్తా వద్ద చేపడుతున్న తారు రోడ్డు నిర్మాణ పనులు అధికారుల నిర్లక్ష్యం వల్ల పలువురికి తీవ్ర అంతరాయం కలిగిస్తోంది.

మండల పరిషత్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు చేపట్టిన తారు రోడ్డు విస్తరణ పనులు నత్త నడకన సాగడం వల్ల మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ఆరోగ్య కేంద్రానికి, తహశీల్దార్ కార్యాల యానికి వచ్చి పోయే ప్రజలకు, అధికారులకు, వాహన దారులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ఇష్టారీ తిగా సమయం కుదిరినప్పుడు పనులు చేపట్టడం వల్లనే చుట్టుపక్కల దుకాణాల యజ మానుల ఇండ్ల సముదా యంలో దుమ్ము చెలరేగి పోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు పేర్కొ న్నారు. అరకొసరు పనులు చేపట్టడం వల్ల సమయం దొరికినప్పుడు పనులు చేస్తు న్నారని, దీని వల్ల ఒక్కరోజులో అయ్యే పనిని రోజుల తరబడి కొనసాగించడం వల్ల తాము తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. రోడ్డుపై వాటర్ క్యూరింగ్ చేయకుండానే అడ్డగోలుగా ఎయిర్ కంప్రెసర్ తో దమ్ము ధూళి తొలగించే పనులు చేపట్టడం వల్ల రోజుల తరబడి దుకాణాలను మూసుకొని ఉంటున్నామని వారు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు యుద్ధప్రాతిపదికనపై పనులను పూర్తిస్థాయిలో చేపట్టారని వారు కోరుతున్నారు.

## ఇంటింటా మొదలైన ఓటరు స్లిప్పుల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సందర్భంగా ఓటర్లకు బూత్ లెవల్ అధికారులు ఓటు హక్కుకు సంబంధించిన పత్రాలను పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు మల్యాల మండలంలో గ్రామాల వారీగా నియమించిన బూత్ లెవల్ అధికారులు తమ పరిధిలోని ఓటర్లలందరికి ఇంటింటికి వెళ్ళి ఓటర్ స్లిప్ లను పంపిణీ చేస్తున్నారు. సోమవారం మండలంలోని ముత్యంపేటలో అంగన్‌వాడీ టీచర్ బూత్ లెవల్ అధికారి శోభారాణి ఓటర్లకు స్లిప్పులను అందజేశారు. కాగా రెండు రోజుల్లో మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లందరికి ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసేందుకు అధికారులు, బిఎల్ఓల ద్వారా పంపిణీకి ఏర్పాట్లు చేపట్టారు.

## నిరుపేద కటుంబానికి నిత్యావసర సరకుల పంపిణీ

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పిల్లమారపు రాజవ్వ అనే మహిళ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి రుద్రంగి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం నిత్యావసర సరకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తర్రె మనోహర్ మాట్లాడుతూ నిరుపేద కటుంబానికి చెందిన పిల్లమారపు రాజవ్వ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. తమ వంతు సాయంగా 25కేజీల బియ్యాం, వంట నూనే, నిత్యావసర సరకులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యకమ్రంలో ఇప్ప మహేష్, ఎర్రం గంగనర్సయ్య, దేవదాస్, పల్లి గంగాధర్, గడ్డం శ్రీనివస్, సనుగుల గంగాధర్, నారాయణ, మల్లేశం, సురేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని గంఢ్రపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన రావుల రాజయ్య కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, 9 వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల ప్రచారం..

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్రతి నోటా కాంగ్రెస్ మాట వినిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ బాబు గెలవడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎగ్గని శ్రీనివాస్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డులో కాంగ్రెస్ నాయకుల బృందం గడప గడప కు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల ప్రచారం నిర్వహించారు. 8వ వార్డులో గడపగడపకు ఇంటింటికి చేరుకుని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, ఎగ్గని శ్రీనివాస్, చంచల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు సంజన్న ఆదర్శం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

సేవా కార్యక్రమాలకు సంజయ్ అన్న మాకు ఆదర్శమని సంజయ్ అన్న యువసేన సభ్యులు తెలిపారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలోని వడ్డెర కాలనీలో బోదాసు పోసాని ఆనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఆమెకు ఇద్దరు కొడుకులుండగా ఒకరు మృతి చెందగా ఇంకొకరు ప్రమాదవశాత్తు కాలు విరిగి ఇబ్బందుల్లో ఉన్నారు. ఇట్టి ఆర్థిక ఇబ్బందులతో దహన సంస్కరాలకు ఇబ్బంది పడుతుండగా అదే గ్రామానికి చెందిన ఒడ్డెర కాలనీ సంజయన్న యువసేన సభ్యులు ముందుకొచ్చి దహన సంస్కరాలు నిర్వహించి మిగిలిన కార్యక్రమాలకు కావాల్సిన నిత్యావసర సరుకులు అందజేశారు. తోటివారికి సేవలందించడం, సమాజంపై బాధ్యతతో మెదలడంలో డా.కల్వకుంట్ల సంజయ్ అన్ననే మాకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గంగారెడ్డి, సాయి, అక్షయ్, ఆశోక్, సంతోష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 23లోపు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నవంబర్ 23లోపు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెద్దపల్లిలోని తిలక్ నగర్‌లో బూత్ స్థాయి అధికారుల ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పులు అందే విధంగా బూత్ స్థాయి అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బూత్ స్థాయి అధికారులు తమ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఓటర్లందరికీ నవంబర్ 23లోగా ఓటరు సమాచార స్లిప్పులు అందించాలని, ఓటరు సమాచార స్లిప్పులు అందలేదని ఫిర్యాదు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సదస్సులో పలువురు అధికారులు అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని ఓటు హక్కుపై స్వీప్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో అవగాహన ర్యాలీని స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి కమీషనర్ టి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా తెలంగాణ చౌరస్తా మీదుగా రాజీవ్ రహదారి నుంచి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి ర్యాలీగా చేరుకొని మానవ హారం చేపట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారత దేశంలో ఓటు హక్కు ద్వారానే రాష్ట్రాన్ని దేశాన్ని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాలని సూచించారు. ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ శశికళ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు, ఎస్ఐ మాధవి, శ్రీవాణి కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, బిఎల్ఓలు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో గత వారం రోజులుగా నిర్వహించటువంటి అనేక రకాల పోటీలలో పాల్గొన్న విజేతలకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ వడ్లకొండ రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలతో మోసం చేసిన బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.




మాయ మాటలతో మోసం చేసిన బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఎస్అండ్‌పిసి సిబ్బందిని సోమవారం రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ పాలన చేస్తున్న బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని, ఉద్యోగాలు లేక యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్నానని, చేతి గుర్తుకు ఓటు వేసి తనకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులున్నారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

శాసన సభ ఎన్నికల సందర్భంగా సోమవారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రం, స్ట్రాంగ్ రూంలను ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ జగదీష్ సోన్‌కర్, వ్యయ పరిశీలకులు జి.మణిగండసామి, రిటర్నింగ్ అధికారులు ఆనంద్ కుమార్, మధుసూదన్, డిఎస్పి ఉదయ్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. డిసెంబర్ 3న నిర్వహించే ఓట్ల లెక్కింపు సందర్భంగా, సిరిసిల్ల, వేములవాడ నియోజక వర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలలో చేపట్టిన పనుల వివరాలను సాధారణ ఎన్నికల పరిశీలకులకు రిటర్నింగ్ అధికారులు వివరించారు. లే అవుట్ మ్యాప్‌ను పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద చేపడుతున్న పనులు, వసతులు, సదుపాయాలను పరిశీలించిన పిదప పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని అన్నారు.



# పెద్దపల్లి వార్త



## గోదావరిఖని తపాలా శాఖ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.శ్రీనాథ్ రెడ్డి

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని తపాలా శాఖ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్‌గా ఎస్.శ్రీనాథ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఉన్న ఎం.శ్రీనివాస్ కరీంనగర్‌కు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న శ్రీనాథ్ రెడ్డిని పోస్ట్ మాస్టర్ వేణు, మెయిల్ ఓవర్సీస్ సతీష్, పోచయ్య పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అన్ని పొదుపు, బీమా పథకాలను గోదావరిఖని సబ్ డివిజన్ ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

## వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తా

**- కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పిజి కళాశాల మైదానంలో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పిజి కళాశాల మైదానంలో ఉదయం వాకర్స్‌ను ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. రామగుండంలో ఎంతో మందికి ప్రజలు అవకాశం ఇచ్చారని, ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల కోసం పోరాడుతున్న తనకు ఈ సారి అవకాశం కల్పించాలని ఆయన వారిని కోరారు. ఆయన వెంట నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## టిబిజికెఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా సంఘటిత, అసంఘటిత జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఏరియాకు చెందిన దార సుశీల, అఫ్సర్ పాషా, సింగరేణి ఏరియా ఆసుపత్రినుంచి 50 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు సోమవారం వారికి కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మహంకాళి స్వామి, పోలసాని శ్రీనివాస్ రావు, దీటి బాలరాజు, ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, జనగామ శ్రీనివాస్ గౌడ్, క్యత్రోజు మోహన్, బందోజు సాయి కుమార్, రసమల్ల కిరణ్ తదితరులున్నారు.

# నా కుటుంబం ప్రజా సేవకు అంకితం

**- ఓటర్ దేవుడు అన్నప్పుడు దండం పెడితే తప్పేంటి..**
**-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:





తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ అభివృద్ధి మంత్రంతో బిఆర్ఎస్ పార్టీ ముందుకు వెళ్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి, తనుగుల, విలాసాగర్, గండ్రపల్లి గ్రామాలతో పాటు జమ్మికుంట మున్సిపాలిటీలోని 16, 22, 29 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాకు ఓటర్ దేవుడితో సమానం అందుకే దండం పెట్టి అడిగితే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు మన పరిస్థితి ఎలా ఉండేదని, ఇప్పుడు అభివృద్ధి సంక్షేమంలో ఎలా ఉన్నాము మీరే ఆలోచన చేయాలని అన్నారు. రైతులకు 19వేల కోట్లు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు సిఎం కేసీఆర్ అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. నా కష్టాన్ని గుర్తుంచుకోవాలని, అసలు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మిగిలిపోయిన రోడ్లు, కాలువలు, కుల సంఘాల భవనాలతో పాటు అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. దీంతో పాటు గృహలక్ష్మి, బిసి లోన్లకు దరఖాస్తులు పెట్టుకున్న వారందరికి ఎన్నికల అనంతరం ప్రతి ఒక్కరికి దానికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలతో పాటు బిసి లోన్ చెక్కులు కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జమ్మికుంట మున్సిపల్ చైర్ పర్సన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పింగిలి రమేష్, ఎంపిపి సరిగొమ్ముల పావని, దేశిని కోటి, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మా కష్టాన్ని కూడా గుర్తించండి**

**- కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని**

గత 15 సంవత్సరాలుగా మేము ప్రజా సేవ కోసమే మీ మధ్యలోనే తిరుగుతున్నామని, మా కష్టాన్ని కూడా గుర్తించాలని, ఒక్క అవకాశం ఇచ్చి మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలంటూ హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని కోరారు. మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న అవకాశం ఇవ్వమని ప్రాధేయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటి చేస్తున్న కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత ఉత్సహంతో మీకు సేవ చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తాడని అన్నారు. అభివృద్ధి పనులన్ని చేపించే బాధ్యత తీసుకుంటానన్నారు.

# అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి కొప్పుల ఈశ్వర్**

వెల్గటూర్,ప్రభాతవార్త :



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేసి నిండు మనస్సుతో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ధర్మపురి నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు.సోమవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావుపేట, శాఖపూర్,వెంకటపూర్,స్తంభంపెల్లిలో ప్రజా ఆశీర్వాదయాత్రలో భాగంగా ఇంటింటా ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ దళితుల తోని ఓట్లు వేయించుకొని వారికి పట్టించుకో లేదని,సిఎం కెసిఆర్ దళితుల అభ్యున్నతికి దేశంలో ఎక్కడా లేని విధంగా దళితబంధు పథకం పెట్టారన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని,కారుగుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే 5 ఏండ్లు మీ సేవకుడిలా కంటికి రెప్పలా చూసుకుంటానన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,జెడ్పిటిసి బి.సుధారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,స్థానిక సర్పంచ్ల దావుల నీల-లక్ష్మణ్,బాలసాని రవి, చల్లూరిరూపరాణి-సత్యం,నాయకులు రంగారావు, సుధీర్‌రావు,పొనుగోటి విజయరంగారావు,గంగుల అశోక్,జుపాక కుమార్,పెద్దూరి భరత్,రంగు తిరుపతి,బిడారి తిరుపతి, గాజుల బానేష్,బాలసాని సత్యం, అల్లం దేవక్క,అల్లం శంకరయ్య,కుమ్మరి వెంకటేష్,తిరుమల చారి,బోరె శంకరయ్య,బత్తిని భరత్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు పార్టీ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో గత రెండు రోజుల క్రితం పొట్టి మహేష్ ఇంటిలో అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యా సాగర్‌రావు ఆదేశాల మేరకు డబ్బా ఎంపిటిసి దేశెట్టి శాంతి జీవన్ ప్రమాద ఇంటిని పరిశీలించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. షార్ట్ సరూ క్యూట్‌తో ఇట్టి సంఘటన జరిగినట్లు వారు తెలిపారు. స్థానికులు, చుట్టుపక్కల వారు అగ్ని మాపక సిబ్బందికి తెలియజేయడంతో సమాయానికి వచ్చి మంటలు ఆర్పివేశారాని కాగా కొంత ఆస్థినష్టం జరిగిన ప్రాణ నష్టం జరగలేదు. కాగా బాధిత కుటుంబానికి మనోధైర్యం చెప్పి రూ.2వేలను పొట్టి మహేష్ భార్య అంజలికి అందించారు. కాగా బాధిత కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయించి మహేష్ తల్లిదండ్రుల్లో ఒకరికి పెన్షన్ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. నాయకులు గోపి రమేష్, కోటి శ్రీనివాస్, ఎడ్ల రఘు, జరుపుల సలాం, పాల్గొన్నారు.

## పురగిరి క్షత్రియ యువజన పెరిక సంఘం అధ్యక్షులుగా రమేష్

చందుర్తి, ప్రభాతవార్త.

పురగిరి క్షత్రియ యువజన పెరిక సంఘం అధ్యక్షులుగా మర్రి మహేష్ ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా రమేష్, ఉపాధ్యక్షులుగా మర్రి నిశాంత్, కార్యదర్శిగా లక్కర్సు శశి, కోశాధికారిగా మర్రి మేష్, డైరెక్టర్లుగా వెంకటేష్, శ్రీకాంత్, సతీష్, రాకేష్, రాజు, రవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువకులందరూ ఏకతాటిపైకి వచ్చి యువజన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్త సత్తయ్య, తిప్పని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు హాస్టళ్లలో సకల సౌకర్యాలు

**-విద్యార్థులకు దుస్తులు,నిత్యవసర వస్తువుల అందజేత**

**-ఏఎస్‌డబ్ల్యూఓ విజయలక్ష్మి**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రభుత్వ హాస్టళ్లో విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించామని రాజన్న సిరసిల్ల జిల్లా ఏఎస్‌డబ్లూఓ విజయలక్ష్మీ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు దుస్తులు, పెన్సిల్స్,స్కేల్స్, కంపాస్‌బాక్స్,స్వెటర్స్,బ్లాంకెట్స్,బెడ్ షీట్స్,రెండు జతల షూస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు హాస్టల్‌లో అన్ని విధాలుగా వసతులు కల్పించామన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రైవేట్ హాస్టల్‌లో లక్షల ఖర్చు చేయకుండా ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థులను చేర్పించి, వారి ఉన్నత భవిష్యత్తుకు తల్లిదండ్రులు దోహదపడాలన్నారు. ఆమె వెంట వార్డెన్ కోయల్కర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల ఖిలగడ్డ ప్రాంతంలో ఉన్న మైనార్టీ మహిళలకి బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు.నేటి మహిళ అబల కాదు సభల అని నిరూపించాలని,పురుషులకు,దీటుగా మహిళలని రంగాల్లో రాణించాలని సూచించారు.మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు,శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు.ముస్లిం మైనార్టీలోని మహిళలకి ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది.సఖి 181,1098 చైల్డ్ హెల్ప్‌లైన్,తదితర టోల్‌ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని స్వరూపరాణి,సూపర్వైజర్ ఐసిడిఎస్ జగిత్యాల ప్రాజెక్టు,రిజ్వానా బేగం,షాహిన్ సుల్తానా,తిరుమల దేవ అంగన్వాడీ టీచర్లు,మహిళా సాధికారత కేంద్రం డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అశ్విని,హేమశ్రీ,గౌతమి మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్ 2023లో మండల కేంద్రానికి చెందిన వాణినికేతన్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.కటా ఈవెంట్‌లో వరుణ్‌రాజ్ రజత పతకం, గణేష్ కాంస్య పతకం సాధించగా,కెట్ ఈవెంట్‌లో కౌశిక్‌కుమార్ కాంస్య పతకాన్ని అందుకున్నాడు.సోమవారం రోజున ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ తూముకుంట శ్రీనిధి, కరాటే మాస్టర్ శరత్‌లు అభినందనలు తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

చందుర్తి, ప్రభాతవార్త.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికుర్తి లక్ష్మినారాయణ అన్నారు. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కుల పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వికుర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బాలల దినోత్సవం నవంబర్ 20వ తేదీని అధికారికంగా జరుపుకుంటారని, అయితే 1954కి ముందు అక్టోబర్ నెలలో బాలల దినోత్సవం జరుపుకునే వారని, ఐక్య రాజ్య సమితి నిర్ణయించిన ప్రకారం బాలల దినోత్సవం మొదటిసారిగా 1954లో ప్రపంచమంతటా నిర్వహించారని, 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించారని, 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐక్యరాజ్య సమితి ఆమోదించిందని, ఆ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు చేశాయని, పిల్లలు తమ భావాలు, సమాచారం పంచుకునేందుకు, పరస్పర అవగాహన



పెంచుకునేందుకు ప్రోత్సాహం ఇచ్చేలా దానికి రూపకల్పన చేశారని అన్నారు. నేటి బాలల చేతుల్లోనే రేపటి భవిష్యత్ ఆధారపడి ఉందని, బాలల హక్కుల పరిరక్షణకు, బాలల మెరుగైన భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, ర్యాకం రవి, రొండి చంద్రకళ, మట్కం మమత, శైలజ, మాడపాటి స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ లో చేరిన ఎంపీపీ దంపతులు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండల ఎంపీపీ ఆరెళ్ళీ దేవక్క కొమురయ్య దంపతులు,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గంటా వెంకట రమణారెడ్డి,కల్వచర్ల సర్పంచ్ గంటా పద్మ సోమవారం స్థానిక పన్నూర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రేస్ చేరారు.వీరికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రేస్ తోనే సాధ్యం అని,మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలు ప్రజలకు మేలు జరిగే విధంగా ఉన్నాయని అన్నారు.పది సంవత్సరాలుగా మంథనిలో అనేక మాఫియా జరుగుతుందని దాన్ని అరికట్టేందుకే శ్రీధర్‌బాబుతో చేయి కలుపుతున్నామన్నారు.అదేవిధంగా మంథని నియోజకవర్గంలో పదేళ్ళుగా అభివృద్ధి కుంటుపడిందని,శ్రీధర్‌బాబు తోనే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.మేనిఫెస్టో కమిటి చైర్మన్ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం పది సంవత్సరాలుగా అభివృద్ధి విషయంలో,నిధులు,నియామాకాల విషయంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రేస్ తోనే సాధ్యం అని,కాంగ్రేస్ హయాంలోనే బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందని గుర్తుచేసారు.ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.దుద్దిళ్ళ కుటుంబం మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం కంకణం కట్టుకుందని,నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీ పడేదే లేదని వారన్నారు.ఈనెల 30న చేతి గుర్తుకు ఓటు వేసి అత్యదిక మెజారిటితో గెలిపించాలని కోరారు.

# బిఎస్‌పి ప్రజా ఆశీర్వాద సభలో అపశృతి



- టెంట్ కూలి 15 మందికి గాయాలు
- బాధితులను పరామర్శించిన బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన బిఎస్‌పి ప్రజా ఆశీర్వాద సభలో అపశృతి చోటు చేసుకుంది. గాలి దుమారానికి సభకు వేసిన టెంట్లు కూలాయి. టెంట్‌ల పైపులు ప్రజల మీద పడటంతో పలువురికి గాయాలు అయ్యాయి. గాయాలైన వారిని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనలో ఎక్కడ ప్రాణాపాయం చోటు చేసుకోలేదు. అయితే టెంట్ కూలిన సమయంలో స్టేజీపైనే బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, సిరిసిల్ల వేములవాడ అభ్యర్థి ఉండగా, ఎవరికి ఏమీ గాయాలు కాలేదు. అయితే రెండు నియోజక వర్గాలకు సంబంధించిన ప్రజలు ఈ సభకు భారీగా తరలి వచ్చారు. సభ జరుగుతున్న సమయంలో ఒకసారిగా షామియానాలు కూలిపోవడంతో ప్రజలు చెల్లాచెదురయ్యారు.



గాయపడిన వారిని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. టెంట్లు సరిగా వేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. జరిగిన సంఘటనపై బిఎస్‌పి అభ్యర్థులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. గాయపడిన వాళ్లందరినీ బిఎస్‌పి పార్టీ తరుపున చికిత్స అందించి ఆదుకుంటామని అన్నారు.



వేములవాడ వార్త

## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

– ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ

చందుర్తి, ప్రభాతవార్త.



బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ అన్నారు. చందుర్తి మండలం మర్రిగడ్డ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రపంచ బాలల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బాల బాలికలందరికీ రాజ్యాంగంలో కల్పించబడ్డ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు 1098కి కాల్ చేసి సమస్యను చెప్పడం ద్వారా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. బాల బాలికలు స్వేచ్ఛగా ఎదగాలని, వాళ్ల చదువుకునే హక్కు ఎదిగే హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు పిల్లలను పనిలోకి కాకుండా బడిలోకి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ సుజాత, ఐసిపిఎస్ కో ఆర్డినేటర్ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, భూజ్యోతి తదితరులున్నారు.

## రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంఓల రామనామ భజ

రాజాపేట ప్రభాతవార్త:



భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలోని ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, నాల్ల శేఖర్, ఆడెపు శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, రావి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రసాద ధాత మంచాల భద్రయ్య కవిత దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు. కార్తీక మాసం సందర్భంగా మహిళలు ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించారు. దీపాల మెటీరియల్‌ను నాల్ల శేఖర్ పద్మ దంపతులు అందజేశారు.

# కాంగ్రెస్ హాయంలోని పేదలకు ఇండ్ల నిర్మాణం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



ధర్మపురి, ప్రభాతవార్త :

ఇండ్లు లేని వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్, హామీని నెరవేర్చలేదని, కాంగ్రెస్ హాయంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరిగిందని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో గల బొమ్మరెడ్డిపల్లి, ఎర్రగుట్టపెల్లి గ్రామలతో పాటు ఇతర గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. బారాసా ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక యువకులు నిరుద్యోగులు మారిబజారులో రోడ్లపై పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. తిరిగి బారాసకు ఓటేస్తే యువకుల సమస్య మరింత తీవ్రమవుతుందని అన్నారు. గత పది ఏండ్లలో ధర్మపురి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏం లేదని, తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పుకుంటున్న ప్రభుత్వం, కేవలం వారి కమీషన్ల కోసమే నిర్మించారని, నిర్మించిన కొద్ది కాలంలోనే చెడిపోయిందని విమర్శించారు. బారాసకు తిరిగి అధికారం ఇస్తే దోచుకోవడమే తప్ప అభివృద్ధి కోసం పాటుపడరని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం తిరిగి రావాలంటే కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త



# కెసిఆర్ హఠావో... తెలంగాణ బచావో..

## మంథనిలో నిరుద్యోగుల బస్సుయాత్ర



మంథని రూరల్ - ప్రభాతవార్త

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు, నిరుద్యోగులు బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్‌కు బుద్ధిచెప్పే విధంగా ఎని న్నికల్లో ఓడించాలని కెసిఆర్ హఠావో తెలంగాణ బచావో అంటూ మంథని పట్టణంలో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సుయాత్రకు సిపిఎం పార్టీ సంఘీభావం తెలిపింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం దొరల తెలంగాణ మాత్రమే వచ్చిందని సామాజిక తెలంగాణ రాలేదన్నారు. నీళ్లు నిధులు నియామాకాల పేరుతో సాగిన తెలంగాణ ఉద్యమం తెలంగాణ వచ్చాక నీళ్లు నిధులు నియామాకాలు లేక తెలంగాణ మొత్తం అవినీతి మయమైందన్నారు. కాళేశ్వరం ప్రాజెకు పేరుతో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓటు అనే ఆయుధంతో దించేయాలన్నారు. ఈ కార్యక్రంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు బూడిద గణేష్, నాయకులు ఆర్ల సందీప్‌తో పాటు చైతన్యయాత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ చెక్‌పోస్టు జిల్లా ఎస్పీ ఆకస్మీక తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా గంభీరావుపేట మండలం పెద్దమ్మ చెక్‌పోస్టును జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేసి నమోదు చేసే రిజిస్టర్‌ను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎస్పీ వెంట సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై మహేష్‌లు పాల్గొన్నారు.



# పోలింగ్ నిర్వహణకు పకడ్బంది భద్రతా ఏర్పాట్లు

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.. పోలీంగ్ కేంద్రాలు సందర్శన



గంభీరావుపేట, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల ప్రకియలో భాగంగా జిల్లాలో పోలింగ్ కేంద్రాల నిర్వహణకు పకడ్బంది భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సమస్యాత్యక పోలింగ్ కేంద్రాలయిన నాగంపేట, ముస్తాఫనగర్, గంభీరావుపేట, కొత్తపల్లి, గ్రామాలను సందర్శించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవల్సిన భద్రత చర్యల మీద అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో సమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేల తగిన బందోబస్తు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పోలీస్ సిబ్బంది విసిబుల్‌గా ఉంటూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ ఎటువంటి గొడువలు లేకుండా అక్కడి ప్రజలకు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేలా తొడ్పాటు అందించాలన్నారు. సమస్యాత్మక గ్రామాలలో వీలైనంత ఎక్కువగా ఫ్లాగ్‌మార్చ్, రూట్‌మార్చ్ వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతాభావాన్ని కలిగించాలన్నారు. ఎన్నికల పోలింగ్ తేదా దగ్గర పడుతున్న నేపధ్యంలో రెటింపు ఉత్సాహంతో పనిచేయాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఎస్పీ వెంట సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్సై మహేష్‌లు పాల్గొన్నారు.

# గుంజపడుగు గ్రామంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు సోమవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన మూగ శంకర్, దుసా ్న సారయ్య, పద్మశాలి సంఘం మాజీ అద్యక్షుడు సాదుల రాజయ్య, ముదిరాజ్ సంఘం మాజీ అద్యక్షుడు ఊదరి రాజం, సాదుల మల్లయ్య, ఊదరి సంజీవ్, సకినాల రవి, చెవుల రమేష్, తదితరులు చేరారు. వీరు మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .

# ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

బాలల దినోత్సవం పురస్కరించుకోని గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. స్వయంపరిపాలన దినోత్సవం పురస్కరించుకుని ఒక్క రోజు విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలనతో సంతృప్తి చెందారు. ఈ సందర్భగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి మాట్లాడుతూ స్వయంపరిపాలనతో విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, లక్ష్మణ్, ఖలీలు అశోక్, జ్యోతి, విజయలు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం రామగుండం కమీషనరేట్ పరధీలోని పెద్దపల్లి జిల్లా సబ్ డివిజన్, సుల్తానాబాద్ సర్కిల్ పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధీలోని గ్రామాలలో సోమవారం ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎన్నికల నియమ, నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అసాంఘిక కార్యకలపాలకు తావివ్వకుండా ముందస్తూ చర్యలలో భాగంగా ఎన్నికల నియామవళి పై అవగాహన కల్పిస్తూ సోమవారం రాత్రి రూప్‌నారాయణ పేట గ్రామాల ప్రజలకు డబ్బులు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే సి విజిల్ అప్, సువిధ అప్ ద్వారా సమాచారం ఇచ్చిన వెంటనే ఎలక్షన్ కమీషనర్ కు పోతుందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ / ఎంసిసి వయోలేషన్స్, ఎలక్షన్ వయోలేషన్స్ / క్రైమ్స్ వాటిపై నియామాలు, నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ముత్తారం మండల జనరల్ సెక్రటరీగా రావుల రాజ్‌కుమార్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ముత్తారం మండల జనరల్ సెక్రటరీగా సీతంపేట గ్రామానికి చెందిన రావుల రాజ్‌కుమార్‌ను నియమిస్తూ మంథని బిఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి సోమవారం ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించిన మండల నాయకులకు రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్యపటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, ఫ్యాక్స్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, బిసి సెల్ మండల అధ్యక్షుడుచల్ల సమ్మయ్య, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, నాయకులు అల్గం పాపయ్య, కుక్కడపు అశోక్ తదితరులున్నారు.

# రైతులకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం

## లక్కేపూర్, తోటగోపయ్యపల్లి, నడింపల్లిలో ఇంటింటి ప్రచారం

## మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్



మంథని రూరల్ - ప్రభాతవార్త

రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటూ వారిని ముందుకు నడిపించేది కాంగ్రెస్ పార్టీయేనని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తుందని మండల కాంగ్రెస్ ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని లక్కేపూర్, తోటగోపయ్యపల్లి, నడింపల్లి గ్రామాల్లో ఎంపిపి కొండ శంకర్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, మండల వైస్ ఎంపిపి స్వరూప్‌రెడ్డితో కలసి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అధ్వర్యంలో రూపొందించిన మ్యానిఫెస్టో ద్వార అన్ని వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అందిస్తుందని, రైతులకు,కౌలు రైతులకు రైతుబంధు అందిస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మంథని మండలంలోని రైతులు ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల వారు పూర్తిస్థాయిలో నష్టపోతున్నను వారికి ప్రభుత్వం ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరిష్కరిస్తాడని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా మ్యానిఫెస్టోలో చెప్పినవన్ని తప్పకుండా అమలు చేయటం జరుగుతుంద న్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో అమలు చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబును అధిక మోజార్టీతో గెలిపించాలనలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపిటిసి మేదరవేని పర్వతాలు యాదవ్, కూర కోటేష్, కుదుదుల వెంకన్న, నూకల బానయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మంథని కౌన్సిలర్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, పోతారం సర్పంచ్ జాగరి స్వప్న సదానందం, ఎంపిటిసిలు పెండ్లి చైతన్య ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనగామ రత్నదీప నర్సింగరావు, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, ఊట్ల అనిల్‌రెడ్డి, జోడు రమేష్, కెక్కెర్ల సందీప్, దుద్దిళ్ల గణపతి, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, పోలు శివ, కొమ్మిడి నరేష్, పురుషోత్తంరెడ్డి, ఆయేషా ఫాతిమా, కూర విజయ, ఒడ్నాల ప్రవళ్లిక, మూల సరోజన, మార్కాక నిహారిక, సోషల్‌మీడియా ఇంఛార్జి రేపాక శ్రీకాంత్ పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైనది ఓటుహక్కు

## మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమనాయక్




మంథని - ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైనది ఓటు హక్కుఅని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమనాయక్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ముజిమ్మిల్‌ఖాన్ ఆదేశాల మేరకు మంథని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్లతో కలసి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి హనుమనాయక్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ఓటును భాధ్యతాయుతంగా వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రఫీఖాన్, మున్సిపల్‌కమీషనర్ సతీష్, తాహసీల్దార్ రాజయ్య, ఏవో తూము రవిందర్, మంథని ఎస్సై కిరన్,రాణివర్మ, ఆర్ఐలు రాజిరెడ్డి, త్రివేణితో పాటు ఐసిడిఎస్ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను అన్నివిధాలుగా మోసం చేసింది

## కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే నిరుద్యోగుల న్యాయం జరుగుతుంది




మంథని - ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం రా ష్ట్రంలోని నిరుద్యోగులను అన్నివిధాలుగా మోసం చేసిందని నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన బిఆర్ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని నిరుద్యోగులకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నిరుద్యోగ చైతన్య యాత్ర బృందం నాయకుడు శివానందస్వామి పేర్కొన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు సార్లు అధికారంలోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటంలో పూర్తిగా విఫలమైయ్యాడన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులను రోడ్డుపాలు చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. నోటిఫికేషన్లు జారీ చేసి పలుమార్లు వాయిదాలు వేశారని అదేవిధంగా గ్రూపు పరీక్ష పేపర్లు లీకేజీతో నిరుద్యోగుల భవిష్యత్తును అంధకారంలో నెట్టాడని ఆయన అన్నారు. లక్షలాది నిరుద్యోగులకు కెసిఆర్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయటానికే తాము నిరుద్యోగ చైతన్యయాత్రను చేపట్టామన్నారు. నీళ్ల నిదులు నియామకాలు బంగారు తెలంగాణ చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ వాటిని విస్మరించాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు 50సంవత్సరాలు గడిచిన చెక్కుచెదరలేదని కెసిఆర్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నాలుగేళ్లకే కుంగిపోయిందన్నారు. 16వేల కోట్ల ఆదాయంలో ఉన్న తెలంగాణ బడ్జెట్‌ను పదేళ్లలో లక్షలాది రూపాయల అప్పులకుప్పగా మార్చేశాడన్నారు. తెలంగాణ ప్రజలు మంథని నియోజకవర్గం ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్‌కు బుద్ధిచెప్పే విధంగా తమ ఓటుతో తీర్పు చెప్పాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నిరుద్యోగ సంఘం నాయకులు సురేష్,అర్జున్, ప్రేంసాగర్, పరుశరాం, వెంకటేష్, ప్రసాద్, సందీప్, సాగర్, శివ, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# మంథని నియోజకవర్గం ప్రజల సంక్షేమం అభివృద్దే మా లక్ష్యం

## - 7వ వార్డులో ఇంటింటి ప్రచారం

## - మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ది కోసమే మా జీవితాలను అంకితం చేశామని మంథని అభివృద్దికోసమే తాము పాటుపడుతామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డుపరిధిలోని రజకవాడ,మంగళివాడ, ఉస్మాన్‌పుర, విశ్వబ్రాహ్మణవీధి, భగత్‌నగర్‌లలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాల్లో పుట్ట మదు చేసిన అభివృద్ది పనులను ప్రజలు చూడాలన్నారు. 40ఏండ్లు కాని అభివృద్ది కేవలం నాలుగు సంత్సరాల్లో జరిగిందన్నారు. రాష్ట్రానికి కెసిఆర్, మంథని పుట్ట మధు భరోసా అని ఓట్లు వేసే ముందు ప్రజలు ఆలోచించాలని ఆమె అన్నారు. మంథని ప్రాంతానికి పుట్ట లింగమ్మ ట్రస్టు ద్వార చేసిన సేవలను ఆమె గుర్తు చేశారు. అదేవిధంగా మంథని పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ది చేయటానికి ఆనాడు ఎమ్మెల్యేగా, నేడు జడ్పీ చైర్మన్‌గా ఉన్న పుట్ట మధు ఎంతో సహకరించారని ఆమె అన్నారు. ఎన్నికలు రాగానే కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వచ్చి ఓట్లు అడుగుతున్నారని అలాంటి వారికి తగిన విధంగా గుణపాఠం



చెప్పాలన్నారు. ఓట్ల కోసం గ్యారెంటీ లేని పథకాలను ప్రజలకు చెపుతున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కర్నాటక తరహాలో గోసపడుతామన్నారు. గతంలో ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఏం అభివృద్ది చేశాడో ప్రజలు వివరించాలన్నారు. మంథని పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అభివృద్ది చెందినదా లేకా పుట్ట మధు ఆధ్వర్యంలో అభివృద్ది చెందినదో ప్రజలు గ్రహించాలన్నారు. మన భవిష్యత్తు కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి పుట్ట మధును గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, పట్టణ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి, కౌన్సిలర్లు గర్రెపల్లి సత్యనారాయణ, కాయిత సమ్మయ్య, నక్క నాగేంద్ర శంకర్, వికె రవి, కుర్ర లింగయ్యతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ప్రలోభాలకు లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దు

## బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ప్రజలవద్దకు వచ్చి డబ్బులు పంచి ప్రలోభాలకు గురిచేసే వారికి మాటలు విని ఓట్ల సమయంలో ప్రజలు తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని మంథని అభివృద్దిని ఏనాడు పట్టించుకోని వ్యక్తికి మళ్లీ ఓట్లు వేయవద్దని ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదిస్తే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. సోమవారం మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట, గోపాల్‌పూర్, చిన్నఓదాల, గద్దలపల్లి, బిట్టుపల్లి, నగరంపల్లి, అక్కెపల్లి, మల్లేపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు వచ్చాయంటే ప్రజలు ఆగమై తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దన్నారు. ఒక సారి కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి 5సంవత్సరాలు అభివృద్దికి దూరమైనామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో మహాముత్తారం మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ది చేశామన్నా గతంలోని ప్రభుత్వాలు మారుమూల గ్రామాల అభివృద్దిని మరిచిపోయిందన్నారు. తాను నాలుగేళ్లలో చేసిన అభివృద్ది పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఏం చేయని వ్యక్తి మళ్లీ ఓట్ల సమయంలో అబద్దాలతో ముందుకు వస్తున్నాడని ఆయన అన్నారు. మండలంలోని ఖాన్‌సాయిపేట, సూరయ్యపల్లి లాంటి గ్రామాలు కాంగ్రెస్ పాలనలోకల్వర్టులకు కూడ నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బ్రిడ్జిలను నిర్మించుకున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న నాలుగు సంవత్సరాలు చేసిన అభివృద్ది సేవా కార్యక్రమాలు మీముందు ఉన్నాయని వాటిని చూసి ఓట్లు వేయాలన్నారు.. బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోను అధికారంలోకి రాగానే అమలు చేస్తూ తాను స్వంతగా కొన్ని సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కాటారం మండల కేంద్రంగా ఏడాదికోసారి పేదింటి ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు చేయించటంతో పాటు హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదువుకునే వారికి ఉచిత హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. మంథని ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల అవసరాలు తీర్చే ఏ ఒక్క అభివృద్ది పనులు చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలన వస్తే అభివృద్ది వెనక్కిపోతుందన్నారు. ప్రజలు మళ్లీ కరెంటు కష్టాలను చూడాల్సి వస్తుందన్నారు. రైతులకు 3గంటల విద్యుత్ అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులతో మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ది పథంలోకి తీసుకెలుతామన్నారు. తాను ఇచ్చిన మాటలకు కట్టుబడి పనిచేస్తానని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# రచ్చపల్లి గ్రామంలో పుట్ట మదు పరామర్శలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం రచ్చపల్లి గ్రామంలో సోమవారం పలుకుటుంబాలను బిఆర్ఎస్అభ్యర్థి పుట్ట మధు పరామర్శించారు. వివిధ అనారోగ్యకారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వారిని ఆయన పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సర్పంచ్ కనవేన శ్రీనివాస్ తదితరులు ఉనారు.



# ఓటు గోప్యత పాటించి ఇంటి వద్ద నుంచి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఓటు గోప్యత పాటించి ఇంటి వద్ద నుంచి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇంటి నుంచి నిర్వహించే పోలింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమీషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఓటు హక్కు వినియోగించుకునే వారి కోసం ఎన్నికల బృందాలు ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటు హక్కు అందించాల్సి ఉంటుందని అన్నారు. ఈ



కార్యక్రమంలో పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సిహెచ్.మధుమోహన్, తహశీల్దార్ రాజ్‌కుమార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# తెలంగాణ ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేది కాంగ్రెస్ పార్టీ

**- ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల మనసు గెలుచుకుంటాం - కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు**

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన అవినీతి రహిత పాలనను అందించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్ర ప్రజల మనసును కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని మంథని కాం గ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన నియోజకవర్గంలోని కమాన్‌పూర్ మండలంలోని రాజాపూర్, గొల్లపల్లి, పేరపల్లి, రొంపికుంట గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరుగ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. అదేవిధ:గా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తుందని అదేవిధంగా ఆరుగ్యారెంటీ పథకాలతో ప్రజలకు అండగా ఉంటుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతుందని కెసిఆర్ మాయ మాటలను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో నిత్యవసర దరలు ఆకాశాన్ని అంటాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో రూ. 185కే అమ్మ హస్తం పేరుతో నిత్యవసర సరుకులు అందించామన్నారు. రేషన్‌షాపు కేవలం బియ్యం దుకాణంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రేషన్‌షాపుల్లో సన్నబియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందిస్తామన్నారు. అర్హులందరికి రేషన్‌కార్డులు పార్టీలకు అతీతంగా అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కమాన్‌పూర్ మండలంలోని రాజాపూర్ బండ్లవాగుపైన వంతెన నిర్మాణం చేస్తామన్నారు. మండలంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కమాన్‌పూర్ మండలంలో జెన్‌టియు, హార్టికల్చర్ కళాశాల, గుండారంలో జూనియర్ కళాశాల, సబ్‌స్టేషన్, ఎల్లంపల్లి నుండి గుండారం రిజర్వాయర్ వరకు పైపులైన్ వేసి గుండారం ఆయకట్టు రైతులకు 2టిఎంసిల సాగునీరు అందించటం జరిగిందన్నారు. రొంపికుంటలో ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా మహిళలకు రూ.500కు గ్యాస్ సిలెండర్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయటం జరుగుతుందన్నారు. మహిలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళలకు నెలకు రూ. 2,500, రైతు భరోసాకింద రూ.2లక్షలు రుణమాఫీ, ఎకరానికి రూ. 15వేలు, కౌలు రైతుకు రూ.12వేలు వరిపంటకు



రూ.500 బోనస్ అందించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచితం అందించటం జరుగుతుందన్నారు. ఇల్లులేని వారికి ఇంటిస్థలంతో పాటు ఇల్లు నిర్మాణం కోసం రూ.5లక్షలు అందించటం జరుగుతుందన్నారు. ఉద్యమకారులకు ఇంటిస్థలం, యువవికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల వరకు భరోసా కార్డును అందిస్తుందన్నారు.నిరుద్యోగులకు భృతి వారికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయటం జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. విద్యుత్ సమస్యలు రాకూడదని భావించి జైపూర్ విద్యుత్ ప్లాంటుతో పాటు భూపాలపల్లి థర్మల్ పవర్ స్టేషన్ విభజన చట్టంలో క్రిటికల్ అలీ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూఉ చేసిందని ఆయన అన్నారు. మంథని నియోజకవర ంలో ప్రభుత్వం లక్షకోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుద్వార మంథని ప్రాంత ప్రజలు అనేక విధాలుగా నష్టపోయారని ముఖ్యంగా రైతులు తమ భూములు కోల్పోయి నష్టపోయారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మడలంలోని కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, సింగిల్‌విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ అభిషేక్ మొహంతి

**- అనుమతి లేని సమావేశాలు, విందులు, అక్రమ పంపిణీలపై నిఘా**

**- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలి**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను సోమవారం రోజున కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనికీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను ఈ సందర్భంగా పరిశీలించారు. పాత నేరస్తులు, రౌడీ షీటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్ని ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించి ఓటర్లకు భద్రతా భవాన్ని కలిగించాలని, పాత నేరస్థులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరిచి అనుమతులు లేని సమావేశాలు, విందు కార్యక్రమాల నిర్వహణ, అక్రమ పంపిణీలను గుర్తించి బాధ్యులతో బాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ఓటర్లను ప్రభావితం చేసే నేరస్థులపై, రౌడీషీటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటుచేయాలని, వారిని సంబంధింత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచీకత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని, జైలు శిక్ష కూడా పడుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలని పోలీస్ కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బండి రాజేష్, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించిన సీపి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రాంతం వెనుకబడిపోయింది

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధపు మాటలు నమ్మకూడదని,ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలించిన సమయంలో తెలంగాణ ప్రాంతం పూర్తిగా వెనుకబడిపోయిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.బారాస ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మండలంలోని గోవింద్‌పల్లి,కమలాపూర్ గ్రామంలో సోమవారం మంత్రి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపిస్తే ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను తొలగిస్తారని,పేదవారు మరింత పేదవారు అవుతారని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు.బారాసా మరోసారి అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం ఉన్న రూ.2 వేలు ఉన్న పెన్షన్ దశలవారిగా రూ.5 వేలు పెన్షన్ అందించడం జరుగుతుందని అన్నారు.అలాగే రేషన్‌షాపులో అందిస్తున్న దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కెసిఆర్ నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని,అలాంటి ముఖ్యమంత్రిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు.అ సందర్భంగా గోవింద్‌పల్లి గ్రామానికి చెందిన దాసర్ల కాంతయ్య ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం రూ.10వేలు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అందించారు.విరాళం స్వీకరించిన మంత్రి కాంతయ్యను అభినందించారు. బారాసా ప్రజాప్రతినిధులు,నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయండి

**- పత్తి కృష్ణారెడ్డి**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ నెల 23వ తేది గురువారం జరపతలపెట్టిన కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. హుజురాబాద్‌లో కృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి జమ్మికుంట బహిరంగ సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రేపు రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన అన్నారు. సభకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంత చేయాలని కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేసారు. ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరి కిరణ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చల్లూరి రాహుల్, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండి అఫ్సర్, సీనియర్ నాయకులు తిరుపతి, చిట్యాల్ శంకర్‌లతో పాటు పలువురు నేతలు పలువురు పాల్గొన్నారు.



## అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా...ఆదరించడండి

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్**

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని...నన్ను ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. సోమవారం మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్, కొండ్రికర్ల, కొనరావుపేట వంటి తదితర గ్రామాలలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంను బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్




నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ప్రజలు భారీ ఎత్తున హాజరై మంగళహారతులతో, డప్పు వాయిద్యాలతో సంజయ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ మాట్లాడుతూ గత తొమ్మిదన్నర ఏళ్ళల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గ్రామాల్లో తాగు నీరు, సిసి రోడ్లు, క్రీడా మైదానాలు, స్మశాన వాటికలు, పెన్షన్లు, నిరంతర విద్యుత్, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎం సహాయనిధి, రైతు బంధు, రైతు భీమా, ఋణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడని తెలిపారు. 60సం.లు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పాలనలో రైతులు పంట సాగుకు నీరు, కరెంట్ లేక పనికోసం వలసలు వెళ్ళిన రోజులున్నాయని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన మంత్రి మోడీ విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని మహిళలకు జనధన్ బ్యాంక్ ఖాతాల్లో వేస్తానని చెప్పి మోసం చేశారాన్నారు. గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం, నిరుద్యోగులకు ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టారాన్నారు. బిజెపి అభ్యర్థి ఎంపిగా గెలిచిన నాలుగున్నర సం.లలో ఒక్క సారి కూడ రానివాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో వచ్చి గెలిపిస్తే అదిచేస్తా...ఇది చేస్తానని గొప్ప గొప్ప ప్రసంగాలు ఇస్తున్నారాని ఇట్టి మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పది సం.లుగా సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేశారాని ప్రతి పక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఆయా పార్టీల నాయకులకు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలకు మరింత సేవ చేయడానికి అవకాశం కల్పించాలని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ మండల కార్యదర్శి రాజరెడ్డి, సర్పంచ్ రవి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.